Published from Visakhapatnam
PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 43 Issue No :43 | బుధవారం Wednesday | జనవరి 14, 2026 14 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# సందడిగా నారావారిపల్లె

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి : సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామం నారావారిపల్లిలో సీఎం చంద్రబాబు నాయుడు పలు ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా రంగంపేట - భీమవరం నుంచి లింగేశ్వరాలయానికి వెళ్లే తారురోడ్డును సీఎం ప్రారంభించారు. అలాగే చంద్రగిరి మండల ప్రజలకు సాగునీరు..

- పలు అభివృద్ధి పనులకు చంద్రబాబు శ్రీకారం
- ఆటలు, రంగువల్లులతో అలరించిన పోటీలు
- గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం






తిరుమల, తిరుపతికి తాగునీరు అందించేందుకు నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణ్ డ్యామ్‌కు కృష్ణా జలాలను తీసుకురావడానికి రూ.126 కోట్లతో మూలపల్లి చెరువు వద్ద శంకుస్థాపన చేశారు.స్వర్ణ నారావారిపల్లి అభివృద్ధిలో భాగంగా అధునాతన సాంకేతికతను ఉపయోగించి 4.2 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను సీఎం ప్రారంభించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ మోడల్ ప్లాంటేషన్, డ్రోన్‌ను ఉపయోగించి మందులు పిచికారీ చేయటాన్ని ప్రారంభించారు.

2 పేజీలో..

## సార్లంకపల్లె గ్రామం అగ్నికి ఆహుతి కావడంపై
# జగన్ దిగ్భ్రాంతి

- సంక్రాంతి పండుగ సందర్భంగా సార్లంకపల్లె గ్రామంలో తీవ్ర విషాదం
- మూడు పక్కా ఇళ్లు మినహా 38 పూరిళ్లు దగ్ధం
- బాధితులకు ప్రభుత్వం అండగా నిలవాలన్న జగన్



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సార్లంకపల్లె అగ్ని ప్రమాదంపై వైసీపీ అధినేత జగన్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ గిరిజన గ్రామంలో 38 పూరిళ్లు దగ్ధం కావడం కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్షణాల్లో ఊరంతా భస్మీపటలం కావడం విచారకరమని అన్నారు. బాధితులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అండగా నిలవాలని... వారికి వసతి, ఆహారం అందించాలని సూచించారు.

- మిగతా 2లో..

## రికార్డు స్థాయిల నుంచి దిగొచ్చిన
# బంగారం, వెండి ధరలు
### ప్రాఫిట్ బుకింగ్ వైపు మొగ్గుచూపిన ఇన్వెస్టర్లు

- స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు
- 10 గ్రాములు రూ.1,41,400 వద్ద ట్రేడ్ అవుతున్న బంగారం
- కిలో రూ.2,68,926 వద్ద నిలిచిన వెండి

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : రికార్డు స్థాయిలకు చేరిన బంగారం, వెండి ధరలు మంగళవారం స్వల్పంగా తగ్గాయి. ఇన్వెస్టర్లు భారీ లాభాల స్వీకరణకు (ప్రాఫిట్ బుకింగ్) మొగ్గు చూపడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో మధ్యాహ్నం 1:15 గంటల సమయంలో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 0.44 శాతం తగ్గి 10 గ్రాములకు రూ.1,41,400 వద్ద ట్రేడ్ అయింది.



- మిగతా 2లో..

## ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్టర్లకు
# ఏపీ ప్రభుత్వం సంక్రాంతి కానుక!

- డీఏ, డీఆర్ ఎరియర్స్, పెండింగ్ బిల్లుల కోసం రూ. 2,653 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- పోలీసుల సరెండర్ లీవుల బకాయిల కోసం రూ. 110 కోట్లు మంజూరు
- మొత్తంగా 5.70 లక్షల మందికి సంక్రాంతి వేళ ఆర్థిక ప్రయోజనం




2లో

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : సంక్రాంతి కానుకగా ఉద్యోగులు, పెన్షనర్లు, పోలీసులు, కాంట్రాక్టర్లకు పెద్ద ఊరటనిచ్చేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల డీఏ, డీఆర్ ఎరియర్స్, పెండింగ్ బిల్లులు, బకాయిల క్లియరెన్స్ కోసం రూ. 2,653 కోట్లను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది.



## సార్లంకపల్లె అగ్నిప్రమాదంపై సీఎం
# చంద్రబాబు సమీక్ష

- బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సహాయం అందించాలని ఆదేశం
- ప్రత్యేక క్యాంప్ ద్వారా ఆధార్ కార్డులు, ఇతర కీలక పత్రాలు జారీ చేయాలని సూచన

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి/నారావారిపల్లి : కాకినాడ జిల్లా సార్లంకపల్లెలో సంక్రాంతి పండుగ సమయంలో జరిగిన అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ఘటనపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. అగ్ని ప్రమాదంలో గ్రామంలోని మొత్తం 38 తాటాకు ఇళ్లు పూర్తిగా కాలిపోయాయని అధికారులు వివరించగా... నష్టపోయిన బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం బాధిత కుటుంబాలకు అందిస్తున్న సహాయక చర్యలను హోంమంత్రి అనితతో పాటు సంబంధిత అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

- మిగతా 2లో..

## వివేకా కేసులో కీలక
# పరిణామం..

### మరోసారి సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన కుమార్తె

- వివేకా హత్య కేసులో సుప్రీంకోర్టును ఆశ్రయించిన కుమార్తె సునీతారెడ్డి
- సీబీఐ తదుపరి దర్యాప్తును ఇద్దరికే పరిమితం చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్
- హైదరాబాద్ సీబీఐ కోర్టు ఉత్తర్వులు సుప్రీం మార్గదర్శకాలకు విరుద్ధమని ఆరోపణ
- ఇతర పిటిషన్లతో కలిపి వచ్చే మంగళవారం విచారణ జరపనున్న సుప్రీంకోర్టు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి వై.ఎస్. వివేకానందరెడ్డి హత్య కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) తదుపరి దర్యాప్తు పరిధిని కేవలం ఇద్దరు వ్యక్తులకు మాత్రమే పరిమితం చేస్తూ హైదరాబాద్ సీబీఐ ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వివేకా కుమార్తె డాక్టర్ నర్రెడ్డి సునీతారెడ్డి సుప్రీంకోర్టులో కొత్తగా పిటిషన్ దాఖలు చేశారు.

2 పేజీలో..



## స్కిల్ స్కామ్ కేసు మూసివేత
# అత్యంత హేయం
### రాయలసీమకు చంద్రబాబు తీరని ద్రోహం

- లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు మంగళం దారుణం
- రాయలసీమ ప్రాజెక్టుల్లో ఏ పనీ చేయని బాబు
- మరి రూ.8 వేల కోట్లు ఎక్కడ ఖర్చు చేశారు?
- సతీష్‌కుమార్‌రెడ్డి సూటి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : స్కిల్ స్కామ్‌లో పక్కా ఆధారాలతో సహా దొరికిపోయినా, తీవ్ర అధికార దుర్వినియో గానికి పాల్పడుతున్న సీఎం చంద్రబాబు, నిస్సిగ్గుగా ఆ కేసు మూసివేయించుకున్నారని వైయస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి ఆక్షేపించారు. ఇప్పటికే ఫైబర్‌నెట్ కేసు, లిక్కర్ కేసు మూసివేయించుకున్న చంద్రబాబు, ఇప్పుడు అత్యంత హేయంగా స్కిల్ కేసు కూడా క్లోజ్ చేయించుకున్నారని ఆయన గుర్తు చేశారు.

2లో..






# 18న మేడారంలో కేబినేట్ భేటీ ?

- 19న మేడారం పనులకు సిఎం ప్రారంభోత్సవాలు
- 19న రాత్రికి దావోస్ వెళ్లనున్న రేవంత్

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ :ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. రాజదాని వెలుపల కేబినేట్ భేటీ జరపాలని నిర్ణయించడం ఇటీవల ఇదే ప్రథమం. అయితే సిఎం షెడ్యూల్ కారణంగా అక్కడ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై అధికారికంగా సమాచారం తెలియాల్సి ఉంది. 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం.

2లో..

ప్రజాభూమి
బుధవారం, జనవరి 14, 2026


## సంపాదకీయం

### తెలుగు లోగిళ్లలో భోగి... భాగ్యం!



భారతీయయ సంస్కృతిలో పండగలది విశేష స్థానం. ప్రత ఇపండగకూ పరమార్థం ఉంది. ఇందులో కాలనుగుణంగా పండగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భోగి,సంక్రాంతి, కనుమ అన్నవి దక్షిణాయం నుంచి ఉత్తరాయణ ప్రయాణానికి సూచికగా గుర్తించాలి. సూర్య గమనం ముందు ఇదో విశేషం.దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవుట వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరా యణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేం దుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చిందనే ప్రచారం ఉంది. శాస్త్రీయ కారణాల ప్రకారం, సూర్యుడు దక్షిణయానం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగు తుంది. ఈ చల్లని వాతావరణాన్ని తట్టుకునేందుకు, చలి బాధలను తప్పించు కునేందుకు, దక్షిణా యానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు.. ఉత్తరా యణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుం టూ భోగి మంటలను వేస్తారు. భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిం దని చరిత్ర ద్వారా తెలుస్తోంది. భోగం అంటే సుఖం. పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిం దని.. దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు.. శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళం లోకి తొక్కింది కూడా భోగి రోజునే. ఇంకోవైపు ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు చెబుతారు. అంతేకాదు రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. అందుకే ఈరోజు భోగి పండుగను జరుపుకుం టారు. జనవరి నెలలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి సాధారణంగా చలి మంట లను వేసుకుంటారు. కానీ భోగి మంటలనేవి కేవలం చలి తీవ్రత నుంచి తప్పించుకు నేందుకు మాత్రమే కాదు.. ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వేస్తారు. సంక్రాంతి పండక్కి సరిగ్గా నెలరోజుల ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే భోగి మంటల్లో వేస్తారు. వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మనకు శ్వాసకోశకు సంబంధిం చిన అనేక రోగాల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుంది. అందుకే భోగి మంటలను ప్రతి పలెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కులాలకు అతీతంగా అందరినీ ఒకేచోట చేర్చి, ఐక్యమత్యం పెంచడంలో కూడా భోగి ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవునికి గౌరవం ఇచ్చినట్టు భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారుల తలపై భోగి పళ్లను పోస్తారు. ఇదే రోజున బదరీ వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా బదరీ పళ్ల(రేగు పళ్లు)తో అభిషేకం చేశారు. అవే కాలానుగుణంగా వచ్చిన మార్పులో భోగి పళ్లుగా మారాయి.

వీటితో పాటు పూలు, శనగలు కూడా కలిపి చిన్నారులపై వేయడం వల్ల వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చాలా మంది నమ్ముతారు. సంక్రమణ మహాప ర్వానికి ముందు రోజుకి ఒక ప్రాధాన్యం ఉంది. దీనికి భోగిపర్వం అని పేరు. అయితే భోగము అనే మాటకు అర్థం ఏమిటంటే అను భవము అని. ఆనందంగా దేనిని అనుభవి స్తామో లేదా దేనిని అనుభవించడం వల్ల ఆనందం పొందుతామో దానిని భోగము అనాలి. అలాంటి భోగములు అనుభవిం చవలసిన రోజుని భోగి అంటారు. నిజమైన ఆనందాన్ని అనుభవించడమే నిజమైన భోగం. ఒక్కొక్కరికి ఒక్కొక్కటి ఆనందం. సామాన్యుల ఆనందాలు వేరు. వాళ్ళకి లౌకిక విషయాలు దొరికితే అది భోగం. ఆ విషయంతో విసుగు కలిగితే మరో విషయం లభించాలని. కానీ ఏది లభిస్తే మరి ఇంకేదీ కావాలని అనిపించదో, ఏది పరిపూర్ణమైన ఆనందమో అదే నిజమైన భోగం. అలాంటి భోగం యోగం వల్లనే లభ్యం అవుతుంది. అందుకే యోగులే భోగులు కాగలరు. అలాంటి దివ్య భోగం ఈరోజున అమ్మ గోదాదేవి ఆండాళ్ళమ్మ పొందినది. అదేమిటంటే పరమాత్మ ప్రాప్తి. రంగనాథుని చేపట్టినది. రంగనాథుని అనుగ్రహాన్ని పొందినది. రంగనాథుని సాంగత్యం అనబడేటటువంటి ఆ కైవల్యానందం అనే భోగాన్ని అమ్మ పొందినది కనుక ఈరోజు భోగి అనే పేరు భక్తి సాంప్రదాయం పరంగా నిర్వచించేవారు చెబుతారు. సరిగ్గా ఈ రోజుతో ధనుర్మాసం పూర్తి అవుతున్నది. తర్వాతు రీప్యా నుంచి మకర మాసం వస్తున్నది సౌరమానం ప్రకారంగా. ఈ ధనుర్మాస వ్రతమంతా ఈరోజు పూర్తీ జరిగి దాని ఫలితంగా అమ్మవారు స్వామియొక్క అనుగ్రహాన్ని పొందినది.భోగి లేదా భోగి పండుగ అనునది ఆంధ్రులు జరుపు కునే ఒక ముఖ్యమైన పండుగ. ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అంటారు. చలికాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి. ఈ రోజున ఆంధ్రులు మంటలు వేసి చలికాచుకుంటారు, ఈ మంటలనే భోగి మంటలు అంటారు. భోగిమంటలకు ఎక్కువగా తాటిఆకులను ఉపయోగిస్తారు. ఈ ఆకులను భోగికి కొన్ని రోజుల ముందే కొట్టుకొని తెచ్చి భోగిమంటల కొరకు సిద్ధం చేసుకుంటారు. అనేక ప్రాంతాలలో ప్రత్యేకంగా భోగిమంటల కొరకు తాటాకు మోపులను ఇళ్ళవద్దకే తెచ్చి విక్రయిస్తున్నారు. వీటితో పాటు మంటలలో మండగల పనికిరాని పాత వస్తువులను ముందురోజు రాత్రికి సిద్ధం చేసుకుంటారు. తెల్లవారుజామున సాధారణంగా 3 గంటల నుంచి 5 గంటల మధ్యన ఎవరి ఇంటి ముందువారు ఈ మంటలు వేయడం ప్రారంభిస్తారు. పండుగ నెలలో ముగ్గులు ప్రతిరోజు వేస్తారు, కాని భోగి రోజు ముగ్గు ఒక ప్రత్యేకత. రోజు వేసే ముగ్గుల కన్నా ఈ రోజు మరింత అందంగా రంగు రంగుల రంగవల్లికలేస్తారు. భోగి పండుగ రోజు పిల్లలపై భోగి పలు పండ్లు పోసి ఆశీర్వదిస్తారు, అందుచేత ఈ పళ్ళను భోగి పళ్ళు అంటారు, భోగి పళ్ళ ఆశీర్వాదాన్నీ శ్రీమన్నారాయణుడి ఆశీస్సులుగా భావిస్తారు. కొన్ని ప్రాంతాలలో భోగి రోజున రైతులు తమ సాగుభూమికి ఆనవాయితీగా కొంతమేర సాగునీరు పారించి తడి చేస్తారు, ఒక పంట పూర్తయిన తదుపరి మళ్ళీ పంట కొరకు సాగుభూమిలో నీరు పారించడాన్ని పులకేయడం అంటారు, ఆనవాయితీగా భోగి రోజున పులకేయడాన్ని భోగి పులక అంటారు.

## సార్లంకపల్లె అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్ష

బాధితులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తాత్కాలిక వసతి, ఆహారం ఏర్పాటు చేసి వారికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి సూచించారు. తక్షణ సహాయంగా ఒక్కో బాధిత కుటుంబానికి రూ.25 వేల చొప్పున పరిహారం అందించాలన్నారు. అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన ప్రతి బాధిత కుటుంబానికి కొత్త ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారు. కొత్త ఇల్లు నిర్మించి అప్పగించే వరకు అవసరమైన వసతి సహా ఇతర అన్ని రకాల సహాయాన్ని ప్రభుత్వం అందించాలని సీఎం స్పష్టం చేశారు. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఆధార్ కార్డులు, ఇతర కీలక డాక్యుమెంట్లను బాధితులకు తిరిగి జారీ చేయడానికి సార్లంకపల్లెలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అందుతున్న సహాయ కార్యక్రమాలను జిల్లా ఉన్నతాధికారులు, మంత్రులు నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.




## సందడిగా నారావారిపల్లె



స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నూతన భవనానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

ఎస్వీ యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ, రుయా ఆసుపత్రులకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. కాగా.. సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం నారావారిపల్లికి విచ్చేశారు. చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, కుమారుడు మంత్రి నారా లోకేశ్, కోడలు నారా బ్రాహ్మణి తదితర కుటుంబ సభ్యులు గ్రామస్థులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన వినోదాత్మక క్రీడలు, ముగ్గుల పోటీలు, రంగవల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలతో పాటు క్రీడా పోటీలను చంద్రబాబు దంపతులు ఆసక్తిగా తిలకించారు. పోటీలలో గెలుపొందిన చిన్నారులకు ఈ దంపతులు బహుమతులు అందజేశారు. నారావారిపల్లికి చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలు క్రీడల్లో పాల్గొన్నారు. ఒక్కో స్కూల్ పిల్లలతో వేరు వేరుగా చంద్రబాబు దంపతులు గ్రూప్ ఫొటో తీసుకున్నారు . అందరితో పాటు నారా, నందమూరి కుటుంబాలకు చెందిన పిల్లలు గ్రామీణ క్రీడల్లో పాల్గొన్నారు. వీరిలో గెలుపొందిన వారికి అందరితో పాటు బహుమతుల ప్రదానం చేశారు. చంద్రబాబు ఇంటి ముందర ఉన్న గ్రౌండ్లో పోటీలు నిర్వహించి.. బహుమతులు అందజేశారు. ముఖ్యంగా సీఎం మనవడు నారా దేవాన్ష్ తన స్నేహితులతో కలిసి వివిధ గ్రామీణ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని అందరినీ మురిపించాడు. క్రీడా పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు ఇచ్చిన అనంతరం.. ఇంటికి వెళ్లే క్రమంలో దారి పొడవునా అర్జీలు స్వీకరించారు. ముఖ్యమంత్రికి అర్జీలు ఇవ్వడం కోసం పొరుగు జిల్లాల నుంచి ప్రజలు తరలివచ్చారు. అర్జీలు స్వీకరించడమే కాకుండా పరిష్కారం కోసం అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమాలతో నారావారిప్లలెలో సంక్రాంతి సంబరాలు మరింత ఉత్సాహంగా మారాయి. గ్రామ ప్రజలు కూడా ఉత్సవాల్లో పాల్గొన్నారు. చంద్రబాబు కుటుంబం వారితో కలసి ముచ్చటించారు.

## రికార్డు స్థాయిల నుంచి దిగొచ్చిన బంగారం, వెండి ధరలు

ఇక, మార్చి సిల్వర్ ఫ్యూచర్స్ దాదాపు యథతథంగా ఉంటూ కిలోకు రూ.2,68,926 వద్ద నిలిచింది. ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ ప్రకారం, 24 క్యారెట్ల బంగారం ధర సోమవారంతో పోలిస్తే స్వల్పంగా తగ్గి 10 గ్రాములకు రూ.1,40,482గా ఉంది.అంతర్జాతీయ మార్కెట్లలో ఔన్స్ బంగారం ధర చరిత్రలో తొలిసారిగా 4,600 డాలర్ల మార్కును దాటింది. దీంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ చైర్‌పై న్యాయ శాఖ చర్యలు తీసుకోవచ్చన్న ఆందోళనలు, ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడం వంటి అంతర్జాతీయ పరిణామాలు ఇటీవల



పసిడి ధరల పెరుగుదలకు కారణమయ్యాయి. ఫెడ్ చైర్ జెరోమ్ పావెల్‌పై జరుగుతున్న క్రిమినల్ విచారణపై మార్కెట్లు దృష్టి సారించాయని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి తెలిపారు. అలాగే, అమెరికాలో బలహీనంగా ఉన్న ఉద్యోగాల గణాంకాల నేపథ్యంలో ఫెడరల్ రిజర్వ్ ఈ ఏడాది రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్‌లో రాజకీయ అస్థిరత వంటి అంశాలు కూడా బంగారం ధరలకు మద్దతునిస్తున్నాయి. విశ్లేషకుల ప్రకారం, బంగారానికి రూ.1,39,550 వద్ద మద్దతు, రూ.1,44,350 వద్ద నిరోధం ఉంది. ఇక వెండికి రూ.2,60,810 వద్ద మద్దతు, రూ.2,71,810 వద్ద నిరోధం కనిపిస్తోంది. పారిశ్రామిక, గ్రీన్ ఎనర్జీ రంగాల నుంచి డిమాండ్ పెరుగుతున్నందున, 2026 నాటికి వెండి ధర ఔన్సుకు 100 డాలర్లకు పైగా చేరవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## వివేకా కేసులో కీలక పరిణామం..

ట్రయల్ కోర్టు నిర్ణయం, తాము లేవనెత్తిన అంశాలకు, సుప్రీంకోర్టు గతంలో జారీ చేసిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉందని సునీత తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరంపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని గతంలో సుప్రీంకోర్టు ట్రయల్ కోర్టును ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ ఆదేశాల మేరకు విచారణ జరిపిన సీబీఐ కోర్టు, ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన అంశాలపై మాత్రమే దర్యాప్తును పరిమితం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పాక్షిక ఉత్తర్వులనే సునీతారెడ్డి తాజాగా సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి సోదరుడైన వివేకానందరెడ్డి, 2019 మార్చి 15న కడప జిల్లా పులివెందులలోని తన నివాసంలో



దారుణహత్యకు గురయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో దర్యాప్తు, విచారణ నిష్పక్షపాతంగా జరగడం లేదని ఆందోళనలు వ్యక్తమవడంతో, ఈ కేసు విచారణను సుప్రీంకోర్టు హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టుకు బదిలీ చేసింది. ఈ కేసులో కడప ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డి సహా పలువురిని నిందితులుగా చేర్చి సీబీఐ ఛార్జిషీట్లు దాఖలు చేసింది. సాక్షులను ప్రభావితం చేయడం, సాక్ష్యాధారాలను తారుమారు చేయడం వంటి అంశాలపై మరింత లోతుగా దర్యాప్తు జరపాలని సునీత మొదటి నుంచి న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. సునీత దాఖలు చేసిన ఈ తాజా పిటిషన్‌ను, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ఇతర పిటిషన్లతో కలిపి విచారిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. ఈ పరిణామంతో ఆరేళ్లుగా కొనసాగుతున్న ఈ కేసులో దర్యాప్తు భవిష్యత్తు ఎలా ఉండబోతోందనే అంశంపై సుప్రీంకోర్టు తీర్పు కీలకం కానుంది.

## స్కిల్ స్కామ్ కేసు మూసివేత అత్యంత హేయం

డొల్ల కంపెనీలకు రూ.371 కోట్ల ప్రభుత్వ నిధులు మళ్లించి, అక్కణ్నుంచి వాటిని తన ఖాతాలో వేసుకున్న చంద్రబాబు, అన్ని ఆధారాలతో సహా దొరికి, జ్యుడీషియల్ రిమాండ్‌లో జైల్లో గడిపినా, ఇప్పుడు నిర్లజ్జగా కేసు మూసి వేయించుకున్నారని దుయ్యబట్టారు. రాయలసీమకు తీరని ద్రోహం చేస్తూ, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఆపేసిన చంద్రబాబు, చరిత్రహీనుడని ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. రాయలసీమ ప్రాజెక్టుల్లో తట్టెడు మట్టి కూడా ఎత్తని చంద్రబాబు, తాను ఆ ప్రాంత ప్రాజెక్టుల కోసం రూ.8 వేల కోట్లు ఖర్చు చేశానని చెప్పడం హేయమని పార్టీ కేంద్ర కార్యాలయంతో మీడియాతో మాట్లాడిన ఆయన చురకలంటించారు.




**ప్రెస్‌మీట్‌లో ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి ఇంకా మాట్లాడుతూ”**

2014--19 మధ్య చంద్రబాబుగారు సీఎంగా ఉన్నప్పుడు జరిగిన భారీ స్కిల్ స్కామ్‌ను మహారాష్ట్రలో జీఎస్టీ అధికారులు గుర్తించడంతో, వెలుగులోకి వచ్చింది. ఆ కేసులో అన్ని ఆధారాలతో చంద్రబాబు దొరికిపోయారు. సీమెన్స్ కంపెనీ కూడా తమకు ఆ ప్రాజెక్టుతో ఎలాంటి సంబంధం లేదని స్టేట్‌మెంట్ ఇచ్చింది. ప్రభుత్వ నిధులు రూ.371 కోట్లు డొల్ల కంపెనీలకు వెళ్లాయని తేల్చారు. అంత పక్కాగా ఆధారాలు దొరకడంతో, చివరకు చంద్రబాబు జైలుకు కూడా వెళ్లారు. తీవ్ర అనారోగ్య కారణాలు చూపి, ఆయన బెయిల్ పొందారు. తర్వాత తిరిగి అధికారంలోకి రావడంతోనే, దేశంలో ఎక్కడా, ఎప్పుడూ జరగని విధంగా, నిస్సిగ్గుగా తనపై నమోదైన కేసులను ఒక్కొక్కటిగా మూసి వేయించుకుంటున్నారు. ఈ కేసులో ఆరోపణలు వాస్తవం కాదంటూ (మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్) సీఐడీ ఇచ్చిన తుది నివేదికను పరిగణలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు, కేసు మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇది నూటికి నూరు శాతం చంద్రబాబు తీవ్ర అధికార దుర్వినియోగమే. రాయలసీమ ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వ వైఖరి ఆక్షేపణీయం. తెలంగాణ సీఎంతో కుమ్మక్కై, రాయలసీమకు ఎంతో కీలకమైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను ఆపేశారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 800 అడుగుల స్థాయిలో కూడా నీరు తరలించేలా, ఆ స్కీమ్ చేపట్టిన నాటి సీఎం శ్రీ వైయస్ జగన్, వేగంగా పనులు కొనసాగించారు. ఇప్పుడు ఆ ఇరిగేషన్ పథకాన్ని సీఎం చంద్రబాబు, తన ప్రయోజనాల కోసం ఆపేశారు. కాగా, కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు 20 నెలలు అవుతోంది. రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.8 వేల కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు మాదిరిగానే మంత్రి రామనాయుడు కూడా అబద్ధాలు చెబుతున్నారు. కానీ మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క పిడికెడు మట్టి తీయలేదు. చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి. ఇటీవల వైయస్ఆర్‌సీపీ ఈ విషయంలో సవాల్ చేసినా కూటమి ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు స్పందన లేదు.సోమవారం నెల్లూరు జిల్లాలో వైయస్ఆర్‌సీపీ నేతలు కండలేరు ప్రాజెక్టును పరిశీలించేందుకు వెళ్తుంటే ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంది? ప్రాజెక్టులపై గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం మా నాయకులను చూసి ఎందుకు భయపెడుతోంది? మీ ఆంతర్యం ఏమిటో చెప్పాలి. జగన్‌గారి హయాంలో సోమశిల ప్రాజెక్టుకు వరద నీరు వచ్చేది. సోమశిల నుంచి కండలేరుకు ఒక్క టీఎంసీ మాత్రమే వెళ్తోంది. దాన్ని 24 వేల క్యూసెక్కులకు పెంచాల్సిన అవసరం ఉంది. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క పని కూడా చేయలేదు. ప్రజల సంక్షేమం మా బాధ్యత. ప్రాజెక్టులను పరిశీలించేందుకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారు? ఈ పండగ అయిపోయేలోగా అన్ని పార్టీలను ప్రాజెక్టుల వద్దకు తీసుకెళ్లి మీరు చేసిన పనులు చూపించాలి. ఈనెల 19లోగా మమ్మల్ని తీసుకెళ్లకపోతే, రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులను వైయస్ఆర్‌సీపీ నేతలు సందర్శిస్తారు. ఇందుకోసం యుద్ధానికైనా సిద్ధం అని ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.



## సార్లంకపల్లె గ్రామం అగ్నికి ఆహుతి కావడంపై జగన్ దిగ్భ్రాంతి

తక్షణ సాయంగా ఒక్కో బాధిత కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించాలని, కొత్త ఇళ్లు మంజూరు చేయాలని అన్నారు. కొత్త ఇళ్లు నిర్మించి ఇచ్చేంత వరకు వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదం వివారాల్లోకి వెళితే... మన్యం మారుమూలన ఉండే ఈ తండాలో అగ్నిప్రమాదం సంభవించింది. నిమిషాల్లోనే ఊరంతా కాలి బూడిద అయిపోయింది. మూడు పక్కా ఇళ్లు మినహా 38 పూరిళ్లు పూర్తిగా కాలిపోయాయి. అడవి తల్లిపై ఆధారపడి జీవించే గిరిజనులు సంక్రాంతి సందర్భంగా సరుకును కొనుగోలు చేసేందుకు తుని పట్టణానికి వెళ్లారు. ఆ సమయంలోనే ఈ ఘోరం సంభవించింది. 50 కిలోమీటర్ల దూరంలోని తుని నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చేటప్పటికే ఊరంతా అగ్నికి ఆహుతి అయిపోయింది.

## ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్టర్లకు ఏపీ ప్రభుత్వం సంక్రాంతి కానుక!

ఇందులో పెద్ద భాగం డీఏ, డీఆర్ ఎరియర్స్‌కి మంజూరు చేసింది. ఒక పెండింగ్ ఇన్‌స్టాల్‌మెంట్ కోసం రూ. 1,100 కోట్లు విడుదల చేసింది. దీంతో సీపీఎస్ ఉద్యోగుల్లో 2.25 లక్షల మంది, పెన్షనర్లలో 2.70 లక్షల మంది నేరుగా లబ్ధి పొందుతారు. పోలీస్ సిబ్బందికి కూడా సరెండర్ లీవుల బకాయిల కోసం రూ. 110 కోట్లు మంజూరు చేశారు. దీనివల్ల దాదాపు 55 వేల మంది పోలీసులకు ప్రయోజనం కలగనుంది.

ఇక కాంట్రాక్టర్ల విషయానికొస్తే... ఈఏపీ, నాబార్డు, సాస్కి, సీఆర్ఐఎఫ్ వంటి ప్రాజెక్టుల కింద చేసిన పనుల బిల్లులకు రూ. 1,243 కోట్లు రిలీజ్ అయ్యాయి. అందులోనే 'నీరు-చెట్టు' పథకం బిల్లులకు సుమారు రూ. 40 కోట్లు కేటాయించారు. దీంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టిన 19 వేలకు పైగా కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు జరగనున్నాయి. మొత్తంగా చూస్తే దాదాపు 5.70 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, పోలీసులు, కాంట్రాక్టర్లకు ఈ సంక్రాంతి వేళ ఆర్థిక ప్రయోజనం కలగనుంది.

## 18న మేడారంలో కేబినేట్ భేటీ ?

18న ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకకు హాజరవుతారు. అదే రోజు సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటుంది. 5 గంటల తర్వాత క్యాబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్‌కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా త్వరలో పురపాలక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశముంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపైనా క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బ్జడెట్ ప్రవేశపెట్టనుండడంతో.. అందుకు అనుగుణంగా శాఖల వారీగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది. రైతుభరోసా నిధుల విడుదల, హ్యామ్ రోడ్లు, తదితర అంశాలపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

## భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు

**దుర్గ గుడిలో పలు ప్రాంతాల్లో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన శీనా నాయక్**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: దుర్గ గుడికి విచ్చేసే భక్తులకు అమ్మవారి ఆలయంలో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మంగళ వారం ఆలయ ఈ.ఓ. వి.కె. శీనా నాయక్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు ఆలయ ఉప ప్రధాన అర్చక శంకర శాండిల్య అర్చక బృందం , ఆలయ ఇంజనీరింగ్ మెయింటెనెన్స్ డి.ఈ. బొప్పన అశోక్ కుమార్, ఏ.ఈ.ఓ. బి. వెంకటరెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.క్షేత్ర స్థాయి పరిశీలన పూజా మండపాలు, ఉచిత ప్రసాద వితరణ కేంద్రం, కొబ్బరికాయలు కొట్టే



ప్రదేశం ఉచిత వైద్య శిబిరాన్ని ఈ.ఓ. క్షుణ్ణంగా పరిశీలించారు.

**నిర్వహణపై ఆదేశాలు:**
ప్రసాద వితరణలో ఉపయోగించే పాత్రల శుభ్రత, యంత్ర పరికరాల పనితీరు, విద్యుత్ సరఫరా ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**సిబ్బందికి సూచనలు:**
ఉన్న అర్చకులు, నర్సులు, కొబ్బరికాయల కాంట్రాక్టర్లతో మాట్లాడి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలందించాలని సూచించారు.

**భక్తుల సంతృప్తి:**
అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సంతృప్తి స్థాయిని పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని, తద్వారా ఆలయ ప్రతిష్టను కాపాడాలని కోరారు.దర్శనం కోసం వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించడంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని ఈ సందర్భంగా సిబ్బందిని ఆయన హెచ్చరించారు.

## జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

### కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: భోగభాగ్యాలతో "భోగి"సిరి సంపదలతో "మకర సంక్రాంతి"కనువిందుగా "కనుమ" పండుగను జిల్లా ప్రజలు కుటుంబ సభ్యులు బందు మిత్రుల తో ఆనందం గా జరుపు కోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ప్రజలందరి జీవితాల్లో మకర సంక్రాంతి వెలుగులు నింపాలని, సిరి సంపదలు పాడి పంటలు సుఖ సంతోషాలు తో ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నింపాలని ఈ ఏడాది అన్ని రంగాలలో అగ్ర భాగాన నిలవాలని ఆకాంక్షిస్తూ. మన సంస్కృతి సంప్రదాయాలకు, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి తెలుగులోగిళ్లు శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ శుభాకాంక్షలు తెలిపారు.

## కొల్లేరు సరస్సును కాపాడాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య మంగళవారం సాయంత్రం విజయవాడ నుంచి కృష్ణా, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాకారులతో కొల్లేరు సరస్సు పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో నగరంలోని తన క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు.కొల్లేరు సరస్సు పరిరక్షణలో భాగంగా కాలుష్యాన్ని అరికట్టడం, నీటి నాణ్యతను మెరుగుప



రచడం, సిల్టేషన్ నివారణ, జీవవైవిధ్యాన్ని కాపాడడం వంటి అంశాలపై ఛైర్మన్ చర్చించారు.కలెక్టర్ తో పాటు వీడియోకాన్ఫరెన్స్ లో కైకలూరు వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కేవీ రామ లింగాచార్యులు, గుడివాడ డి ఎల్ పి ఓ జి సంపత్ కుమారి పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలనిచ్చే భోగి, సరదాలు పంచే సంక్రాంతి వేడుక ప్రజలందరికీ మరింత ఆనందం పంచాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీక అని, ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావా లని, పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు.

## సమర్థవంతంగా జన గణనకు సన్నద్ధత

### మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ





ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో సమర్థవంతంగా జన గణన చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.మంగళవారం అమరావతి నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (జీపీఎం & ఏఆర్) ఎస్.ఎస్.రావత్.. అన్ని జిల్లాల కలెక్టర్లతో జనగణన కార్యక్రమాల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సెన్సస్ రెండు దశల్లో జరగనున్న నేపథ్యంలో హౌస్ లిస్టింగ్, హౌస్ టు హౌస్ సర్వేల నిర్వహణ సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. జనగణనకు సంబంధించి రాష్ట్ర, జిల్లా, సబ్ డివిజనల్, మున్సిపల్ స్థాయి అధికారుల నియామకంపై ఇప్పటికే ఉత్తర్వులు వెలువడిన నేపథ్యంలో ఆయా అధికారుల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొలిసారిగా డిజిటల్ విధానంలో సెన్సస్ జరగనున్న నేపథ్యంలో అత్యంత పారదర్శకంగా జన గణనకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రత్యేక ప్రణాళికలతో సరైన కార్యాచరణ ద్వారా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ముఖ్య జన గణన అధికారిగా కలెక్టర్, అదనపు ముఖ్య జన గణన అధికారిగా జాయింట్ కలెక్టర్, జిల్లా జన గణన అధికారిగా డీఆర్వో వ్యవహరించ నున్న నేపథ్యంలో ఆ అధికారుల స్థాయిలో తీసుకోవాల్సిన స్పష్టతతో ముందడుగు వేయనున్నట్లు తెలిపారు.సమావేశంలో డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర నివాసంలో అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్





జగ్గయ్యపేట, ప్రజాభూమి
ఎన్టీఆర్ జిల్లాజగ్గయ్యపేట పట్టణంలో ఆధ్యాత్మిక పరిమళం వెల్లివిరిసింది. ధనుర్మాస పర్వదినా లను పురస్కరించుకొని, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర స్వగృహంలో గోదాదేవి (ఆండాళ్ తల్లి) - రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. భక్తి భావం ఉట్టిపడేలా సాగిన ఈ వేడుకకు నియోజ కవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**సంప్రదాయబద్ధంగా కళ్యాణ క్రతువు:**
ఈ కళ్యాణ మహోత్సవాన్ని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తల్లిదండ్రులైన రంగాపురం నరసింహారావు, రుక్మిణి దంపతులు అత్యంత నిష్ఠతో జరిపించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల హోరు, భక్తుల గోవింద నామస్మర ణతో చైర్మన్ రాఘవేంద్ర నివాసం వైకుంఠాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో విచ్చేసిన అతిథులు, మహిళలు, యువత అందరూ కూడా మన భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా సంప్రదాయ దుస్తులు ధరించి రావడం. ఆధ్యాత్మికతతో పాటు క్రమశిక్షణతో కూడిన ఈ వేడుక పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

**గో దాదేవి అలంకరణలో ఆకట్టుకున్న చిన్నారులు**
గోదా కళ్యాణ మహోత్సవం సందర్భంగా చైర్మన్ రాఘవేంద్రా నివాసంలో వారి వారి కుటుంబ సభ్యుల చిన్నారులకు గోదాదేవిలుగా అలంకరించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆ చిన్నారులు చూపరులను విశేషంగా ఆకర్షించారు. కళ్యాణ వేదికకు గోదా రంగనాథులను తీసుకువస్తూ చైర్మన్ రాఘవేంద్ర దంపతులకు కుటుంబ సభ్యులు మహిళలు కోలాటాలతో స్వాగతం పలికిన ఘట్టం విశేషంగా ఆకర్షించింది.

**గోదాదేవి విశిష్టతను కొనియాడిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య**
చైర్మన్ రాఘవేంద్ర నివాసంలో జరిగిన గోదా కళ్యాణం ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. కళ్యాణం అనంతరం ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ.. "గోదాదేవి భక్తి మార్గం అనన్య సామాన్యం అన్నారు. మానవ జన్మ ధరించిన ప్రతి ఒక్కరూ భగవంతుడిని ఎలా చేరుకోవాలో గోదాదేవి తన పాశురాల ద్వారా లోకానికి చాటిచె ప్పారనీ ,ధనుర్మాసంలో ఆ తల్లి కళ్యాణాన్ని వీక్షించడం వల్ల సకల శుభాలు కలుగు తాయి అన్నారు. జగ్గయ్యపేట ప్రజలంద రూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని గోదా రంగనాథులను ప్రార్థిం చినట్లు ఎమ్మెల్యే రాజగోపాల్ తెలిపారు. చైర్మన్ రాఘవేంద్ర వారి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఇంతటి మహత్కార్యాన్ని నిర్వహించడం చాలా అభినందనీయం" అని చైర్మన్ రాఘవేంద్ర కుటుంబ సభ్యులను అభినం దించారు.

**తన్మయత్వంలో ముంచెత్తిన ముగ్గు చిత్రపటం:**
ఈ వేడుకలో ఒక ప్రత్యేక ఆకర్షణ అందరినీ ఆశ్చర్యపరిచింది. హర్షిత తన నైపుణ్యంతో గోదాదేవి యొక్క చిత్రపటాన్ని కేవలం ముగ్గు పిండి, రంగులతో అద్భుతంగా తీర్చిదిద్దారు. అమ్మవారు సాక్షాత్తుగా అక్కడ కొలువుదీరారా అన్నట్లుగా ఉన్న ఆ ముగ్గును చూసి ఎమ్మెల్యే రాజగోపాల్ మరియు కళ్యాణ కృతువును తిలకించేందుకు వచ్చిన ఆహుతులు ముగ్ధులయ్యారు. కళాత్మకతతో భక్తిని జోడించి ఆమె చేసిన ఈ ప్రయత్నం కార్యక్రమానికి అదనపు శోభను తెచ్చింది.



**మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కృతజ్ఞతలు:**
చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ.. "మా తల్లిదండ్రుల సంకల్పం మేరకు, మా స్వగృహంలో జగన్నాటక సూత్రధారులైన గోదా రంగనాథుల కళ్యాణం జరగడం మా వంశం చేసుకున్న అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమా నికి మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, యువ నాయకుడు చినబాబు కి మరియు పట్టణ ప్రముఖులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు" తెలియజేశారు.



**పాల్గొన్న ప్రముఖులు మరియు భక్తజనం:**
ఈ దివ్య వేడుకలో జగ్గయ్య పేట పట్టణ టిడిపి యువ నాయకుడు శ్రీరామ్ చినబా బు, పట్టణంలోని ప్రము ఖులు, మున్సిపల్ ఉన్నతాధి కారులు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. ముఖ్యంగా భగవద్ రామా నుజ గోష్టి సభ్యులు పాల్గొని ద్రవిడ వేద పఠ నంతో ఆధ్యా త్మి క చైతన్యాన్ని నింపారు. కార్య క్రమం అనం తరం విచ్చేసిన భక్తులందరికీ చైర్మ న్ కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు.





## మేరీస్ స్టెల్లా కాలేజీలో ఉచిత కంటి వైద్య శిబిరం

### అయ్యాన్ హస్పటల్ డాక్టర్ బషీర్ ఆధ్వర్యంలో స్టూడెంట్ టీచర్ల నుండి పెద్ద ఎత్తున స్పందన

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ
విజయవాడ మేరీస్ స్టెల్లా కళాశాలలో మంగళవారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ కు చెందిన అయాన్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బషీర్ ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుంచి ఉపాధ్యా యుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. అందరికీ ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు, రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి కంటిలో దోషాలు సమస్యలున్న పరీక్షలు నిర్వహించి, కళ్ళజోడు వేయటం లేదా కంటికి ఆపరేషన్ చేసే చేసే సదుపాయాలు అయాన్ ఆ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ఈ సందర్భంగా డాక్టర్ బషీర్ వివరించారు.



## పేదల కళ్ళలో సం'క్రాంతి' వెలుగులు...

**సంక్రాంతి కానుకగా పేదలకు ఇళ్ల పట్టాలు..**
**నెరవేరిన నాలుగు దశాబ్దాల పేదల కల... అంతులేని ఆనందం...**
**తడిబారిన కళ్ళతో లబ్దిదారుల హర్షాతిరేకాలు...**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
భావోద్వేగాలను అదుపు చేసుకోలేని ఒక ఆనందకరమైన పరిస్థితి. నాలుగు దశాబ్దాల కాలంగా నెరవేరని కల నేడు నిజమైంది. విజయవాడ నగరంలో మధ్య నియోజకవర్గంలో 58 డివిజన్ ప్రజలకు దశాబ్దాల పాటు ఎటువంటి చట్టబద్ధతలేని స్థలంలో గూడు నిర్మించుకుని నివాసం ఉంటున్న నిరుపేదలకు ఆనందాన్ని పంచే సంక్రాంతి పండుగ ముందే వచ్చింది. నాలుగున్నార దశాబ్దాల తర్వాత ప్రభుత్వ స్థలాల్లో చిన్న చిన్న ఇళ్లను నిర్మించుకొని నివాసం ఉంటున్న 51 మంది పేద నివాసితులకు కూటమి ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తూ జిఓ నెంబర్ 30 నిబంధనల ప్రకారం ఉత్తర్వులు జారీ చేసింది. సర్వే నంబరు 24/10బి, 27/1బి లో 86.39 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు 70 కుటుంబాల వారు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి గృహాలు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. ఆక్రమణ స్థలాల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఈ రోజు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ ఆఘమేఘాల మీద అమలులోకి తీసుకు రావడంతో పాటు సంక్రాంతి కానుకగా 51 మంది లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆర్థిక అభివృద్ధిలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టిందని వివరించారు. ఇది పేదల ప్రభుత్వమని, పేదల ఆర్థిక అభివృద్ధికి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. అణగారిన వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పి 4 పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను పేద ప్రజలు అందిపుచ్చుకొని తమ తమ జీవితాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఇప్పటివరకు శాశ్వతవాసాలు నిర్మించుకోలేని పరిస్థితుల్లో ఉన్న నివాసితులు ఇకముందు ధైర్యంగా తమ శక్తి మేరకు శాశ్వత నివాసాలు నిర్మించుకోవచ్చని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో నందమూరి నగర్ నివాసితులు ఈ ప్రాంత స్థలాలకు పట్టాలు కావాలని కోరిన నేపథ్యంలో అప్పుడు వారికి ఇచ్చిన హామీ నేడు నిజం చేశానన్నారు. నియోజకవర్గంలో ప్రజల మౌలిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం చేపడుతున్న కార్యక్రమాలను, సంక్షేమ కార్యక్ర మాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే బాధ్యత తనదేనన్నారు. సూపర్సిక్స్ హామీలలో భాగంగా చెప్పిన ప్రతి మాటను అమలు చేస్తున్నామన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకొని పనిచేస్తుందన్నారు. ఇకనుంచి నందమూరి నగర్ వాసులు ధైర్యంగా తమ తమ ఇళ్ల నిర్మాణాలు చేపట్టుకోవచ్చన్నారు. నగరపాలక సంస్థ నుంచి ఇంటి ప్లాన్లు, బ్యాంకుల నుంచి రుణాలు కూడా పొందేందుకు ఈ పట్టాలు ఉపయోగపడతాయన్నారు. పట్టాలు కొందరు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెలకట్టలేనిదన్నారు. నియోజకవర్గంలో ఎప్పుడు ఎవరికి ఎటువంటి అవసరం వచ్చినా తక్షణం స్పందించేందుకు ఈ ప్రాంతంలో కూడా ఒక కార్యాలయం ఏర్పాటు చేశానన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, ఉత్తర మండలం ఎమ్మార్వో సూర్యా రావు, నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు, మాజీ కార్పొరేటర్ ఎరుబోతు శ్రావణి, స్థానిక నాయకులు బి. ఆర్. సోమేశ్వర రావు, ఆళ్ళ రామారావు, నవనీతం సాంబశివరావు సహా పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.




ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం 14, జనవరి 2026

## ప్రజలకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు



ఏలూరు పార్లమెంటు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.గత పది రోజులుగా పార్లమెంటు పరిధిలోని అనేక గ్రామాల్లో పర్యటిస్తూ సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు ఏలూరు ఎంపీ. ముగ్గుల పోటీలు,ఎడ్ల పందాలు,ఆటల పోటీలు,పశు ప్రదర్శనలు, భోగిమంటలుతో సహా అనేక కార్యక్రమాల్లో స్థానిక నేతలతో కలిసి ఎంపీ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏలూరులోని తన నివాసం వద్ద మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఈ సంక్రాంతి పండుగను ప్రజలంతా తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులందరితో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకుంటూ, ఏలూరు పార్లమెంట్ ప్రజలతో పాటు,రాష్ట్ర ప్రజలందరికీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

### దెందులూరు నియోజకవర్గ ఉద్యోగులకు

## సంక్రాంతి కానుక అందజేసిన చింతమనేని



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

దెందులూరు నియోజకవర్గంలో 4 మండలాల్లో పనిచేస్తున్న 2000 మంది ప్రభుత్వ సిబ్బందికి 1కేజీ అరిసెలు, 1/2చెక్కలు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సంక్రాంతి కానుక అందజేశారు. దుగ్గిరాల లోనే సంక్రాంతి సంబరాల ప్రాంగణంలో మంగళవారం ఉద్యోగులకు సంక్రాంతి కానుకను అందజేశారు.ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ అధికారం లోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలతో మమేకమై పనిచేయడం జరుగుతుందని వృద్ధులకు 4వేల రూపాయలఅబశ్రీశ్రీ పెన్షన్ , తల్లికి వందనం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సూపర్ సిక్స్ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్నారని అన్నారు.దెందులూరు నియోజకవర్గం లో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏ కుటుంబ సభ్యులు అయితే ఇంట్లో వ్యక్తిని కోల్పోయి పండగకి దూరంగా ఉంటున్నారో వారి కుటుంబాలకు సంక్రాంతి కానుకను పంపించడం జరిగిందని అన్నారు. ఇదే విధంగా రాష్ట్రంలో ప్రజలందరు కూడా అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో సంక్రాంతి పండుగను చేసుకోవాలని ఆకాంక్షించారు.

## యువత సన్మార్గంలో నడవడానికి క్రీడలు తప్పనిసరి


–ఆర్డీవో దాసిరాజు

ప్రజాభూమి ప్రతినిధి–జపాలకొల్లు



సెలవుల సమయంలో యువత పెడత్రోవ పట్టకుండా సన్మార్గంలో నడవడానికి క్రీడలు తప్పని సరి అని ఆర్డిఓ దాసిరాజు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం అడవిపాలెం గ్రామంలో ఎలమంచిలి మండల తెలుగు రైతు అధ్యక్షుడు చెరుకూరి రామాంజనేయులు (అంజి బాబు ) నేతృత్వంలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ముగింపు సభలో ఆర్డీవో దాసి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మరో ముఖ్య అతిథి ఏంసి చైర్మన్ కోడి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ మంత్రి నిమ్మల రామానాయుడు ఆశీస్సులతో అంజిబాబు కబడ్డీ పోటీలు నిర్వహిం చడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఎస్సై గురవయ్య చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థివో దాసి రాజు, ఎస్ ఐ గురవయ్య తదితరులు అంజి బాబును అభినందించారు .ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పాముల రజనికుమార్,మామిడి శెట్టి పెద్దిరాజు,బొప్పన రాంబాబు,కాపిశెట్టి సోమేశ్వర రావు,వరబాబు, విగ్నేశ్వర్రావు, తదితరులు పాల్గొన్నారు.

### వేంకటేశ్వరస్వామిగా శ్రీ అష్టభుజలక్ష్మీనారాయణస్వామి అలంకరణ



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు దివ్యనగరం లో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మీనారాయణస్వామివారి సన్నిధిలో శ్రీధనుర్మాసవ్రతమహోత్సవముల లో భాగంగా ఇరవై తొమ్మిదవ రోజున ఆలయ అర్చకులు శ్రీకరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని శ్రీ వేంకటేశ్వరస్వామి గా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు.శ్రీమాన్ రంగనాథ స్వామి వారు తిరుప్పావై ప్రవచనం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ మరియు ట్రస్ట్ బోర్డు చైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, మల్లవోలు సురేష్, బుడితి నాగ మాధురి, కాసాని శశి రేఖ, పాశం సీతా మహాలక్ష్మి, శేషభట్టారు పవన్ విజయ్ కుమార్ మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మాజేటి రాంబాబు, మామిడి బాబు ఏర్పాట్లు చేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



ఎక్కాడో పుట్టి , ఎక్కడో పెరిగి, చదువులమ్మ ఒడిలో కల్సుకున్నారు.” ఆ పాటను నెమరు వేసు కుంటూ పాలకొల్లు మండలం శివ దేవుని చిక్కాల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో 40 సంవ త్సరాల క్రితం చదివిన విద్యార్థులు మంగళవారం కలుసుకున్నారు. ఆట, పాట, డాన్స్ ఒకటే మిటి చదువుకున్న రోజుల్లోకి వెళ్లి ఆ తరగతి గదిలో మళ్ళీ బెంచ్ ల మీద కూర్చుని ఫోటో లు తీసికున్నారు. 1981–85 మధ్య హైస్కూల్లో చదివిన విద్యార్థులు కుటుంబాలతో హాజరై గురువు లను సత్కరించి చిన్నారుల వలె గ్రూపు ఫోటోలు తీసికున్నారు. నాటి హెడ్మాస్టర్ ఇందుకూరి ప్రసాద్ రాజు నుంచి నేటి హెడ్మాస్టర్ శ్రీనివాస్ వరకు శివదేవుని చిక్కాల గ్రామ విశిష్టత, వైభవం గురించి వివరించారు.ఈ కార్యక్రమం విజయవంతంకు బిరుదుకోట శ్రీనివాస రావు, వడ్డే సోమ చంద్ర శేఖర్ ( గణి), కడలి సత్యనారాయణ,వి శ్రీనివాస రాజు, డి సీత రామ చంద్ర రాజు, కే లక్ష్మి కుమారి, సునీత కుమారి, కాళిమాత సహకరించారు.

# ఉత్కంఠగా సాగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు

- ఆటలను తిలకించిన మంత్రులు డాక్టర్ నిమ్మల రామానాయుడు, కొండపల్లి శ్రీనివాస్
- పలు రాష్ట్రాల నుంచి పాల్గొన్న జట్లు
- ఉత్సాహభరితంగా రాత్రింబవళ్లు ఫ్లడ్లైట్ల వెలుతురులో
- మంత్రి రామానాయుడు ఆధ్వర్యంలో నేటితో ముగియనున్న సంక్రాంతి సంబరాలు.





ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లులో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నాలుగు రోజులు పాటు జరుగుతున్న ఎమ్మెల్యే కప్ జాతీయస్థాయి కబడీ టోర్నమెంట్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు నేతృత్వంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక బి ఆర్ ఎం వి మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడాస్థలంలో రాత్రింబవళ్లు ఫ్లడ్ లైట్ వెలుతురులో జరుగుతున్న ఈ పోటీల్లో పురుషుల విభాగం నుంచి 13 రాష్ట్రాలకు చెందిన జట్లు, మహిళల విభాగంలో పది రాష్ట్రాలకు చెందిన జట్లు తలపడుతున్నాయి. ఆయా రాష్ట్రాలకు చెందిన జట్ల క్రీడాకారులు రావడంతో పాలకొల్లు క్రీడా వాతావరణం చోటు చేసుకుంది. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు కీర్తిశేషులు ఆడిటర్ కలిదిండి రామరాజు స్మారకంగా జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. మంగళవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కబాడీ జట్ల మధ్య పోటీ రసవత్తరంగా జరిగింది. కబాడీ ఆటలను రాష్ట్ర మంత్రులు డాక్టర్ నిమ్మల రామానాయుడు, కొండపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ తదితరులు తిలకించి కబాడీ జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ కబడ్డీ భారతదేశానికి గర్వకారణమైన సంప్రదాయ క్రీడని పేర్కొన్నారు.శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం పెంపొందించడంలోను, యువతలో ప్రతిభను వెలికితీయడానికే క్రీడా పోటీలు దోహదపడతాయన్నారు.

గత 11 ఏళ్లుగా మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో జాతీయ స్థాయిలో వాలీబాల్, కబడ్డీ పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు అలవడతాయని,కబడ్డీ లాంటి క్రీడల్లో రాణిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో యువతకు అవకాశాలు లభిస్తాయన్నారు.రాష్ట్రంలో క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందిస్తున్న కూటమి ప్రభుత్వమన్నారు.

**పోటా పోటీగా......**

మూడో రోజు మంగళవారం జరిగిన పోటీల్లో పురుషుల విభాగంలో ఎస్ ఇ సి రైల్వే జట్టు, ఆంధ్ర జట్టుపై 52- 44 స్కోరుతో 8 పాయింట్లు ఆదిత్యతో విజయం సాధించింది. సి ఆర్ పి ఎఫ్ ఢిల్లీ జట్టు, ఎస్ డి స్పోర్ట్స్ నాగఘర్ జట్టుపై 54- 43 స్కోర్ తో, రాజ్ రిఫ్లెస్ జట్టు, ఎస్ ఇ సి రైల్వే నాగపూర్ జట్టుపై 31 -28 స్కోర్ తో గెలుపొందాయి. అకాడమీ కర్నల్ జట్టు, జె అండ్ కె పోలీసు జట్టులు 37-37 సమాన స్కోరు లు సాధించాయి. మహిళల విభాగంలో హర్యానా జట్టు, వై ఎం సి ఏ ఫరిదార్ జట్టుపై 61-31 స్కోర్ తో, సి ఆర్ పి ఎఫ్ ఢిల్లీ జట్టు, వెస్ట్ బెంగాల్ జట్టుపై 62 -31 స్కోరు తో, కలకత్తా పోలీసు జట్టు, ఆంధ్ర జట్టుపై 21- 1 స్కోరు తో, జె అండ్ కే పోలీస్ జట్టు, వై ఎం సి ఏ ఫరీదాబాద్ జట్టుపై 58- 32 స్కోర్ తో , సిఆర్పిఎఫ్ ఢిల్లీ జట్టు, హర్యానా అకాడమీ జట్టుపై 30-14 స్కోరు తో గెలుపొందాయి. రాయల్ స్పోర్ట్స్ జట్టు, బాబా హరిదాస్ జట్టుపై 26 - 15 స్కోర్ తో, రాతక్ హర్యానా జట్టు, బాబా హరిదాస్ జట్టుపై 38-31 స్కోరు తో, హర్యానా జట్టు, వెస్ట్ బెంగాల్ జట్టుపై 32-12 స్కోరుతో, సిఆర్పిఎఫ్ ఢిల్లీ జట్టు, స్పోర్ట్స్ జట్టుపై 47 - 14 స్కోర్ తో విజయం సాధించాయి.ఈ పోటీల్లో ప్రతిభావంతమైన కబడ్డీ జట్లు పరస్పరం నువ్వా నేనా అనే రీతిలో తలపడుతూ ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేశాయి. గెలుపే లక్ష్యంగా క్రీడాకారులు అద్భుతమైన రైడ్లు, సమయోచిత టాకిల్స్‌తో తమ ప్రతిభను చాటారు. ప్రతి మ్యాచ్ చివరి నిమిషం వరకూ ఉత్కంఠభరితంగా సాగి క్రీడాభిమానులను కట్టిపడేసింది. కబడ్డీ మైదానంలో క్రీడాకారుల పోరాట పటిమ, శారీరక దృఢత్వం, జట్టు సమన్వయం స్పష్టంగా కనిపించాయి. జాతీయ స్థాయి క్రీడాకారుల ఆటతీరుతో అందరిలో గెలుపు ఎవరిదో అంటూ ఉత్కంఠ చోటుచేసుకుంది.

**నేడు సంక్రాంతి సంబరాలు ముగింపు....**

గత వారం రోజులుగా జరుగుతున్న సంక్రాంతి సంబరాలు ముగింపు ఉత్సవం భోగి రోజు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఇదే ప్రాంగణంలో జరగనుంది. జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో విజేతలతో పాటు పాలకొల్లు నియోజకవర్గ స్థాయిలో జరిగిన ముగ్గులు పోటీల్లో మహిళలకు ముగ్గుల పోటీలు జరుగుతాయి. ఈ ఉత్సవంలో గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా సంక్రాంతి అద్దం పట్టేలా గ్రామదేవత, గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలు, బొమ్మల కొలువు, గ్రామీణ ఇల్లు, రైతు వాతావరణం ఇలా అనేక ప్రదర్శనలతో పాటు ప్రముఖ సినీ గాయకురాలు సునీత, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి, అద్భుతమైన రష్యన్ విన్యాసాలు, జబర్దస్తీ కళాకారుల సందడి, సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత విభావరి వంటివి పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సంక్రాంతి సంబరాలకు పాలకొల్లు నియోజకవర్గం నుంచి ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా వచ్చి ఆనందించాలని మంత్రి రామానాయుడు కోరారు.

## శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజల అందరిపై ఉండాలి

**దక్షిణపు వీధి, పడమర వీధిలో జరుగుతున్న జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవార్లను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తపన చౌదరి,ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు దంపతులు**

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు



శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తపన ఫౌండేషన్ అధినేత గారపాటి సీతారామాంజనేయ చౌదరి, ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఆకాంక్షించారు. ఏలూరులోని దక్షిణపు వీధి మరియు పడమర వీధిలో శ్రీ గంగానమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ, శ్రీ పోతురాజు బాబుల జాతర మహోత్సవంలో భాగంగా మంగళవారం మేడల్లో కొలువుదీరిన అమ్మవార్లను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తపన చౌదరి దంపతులు, ఆర్టీసి విజయవాడ జోన్ - 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు దంపతులు దర్శించుకున్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న వారు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏలూరు దక్షిణపు వీధి, పడమర వీధిలో శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని కమిటీ సభ్యులంతా ఐక్యమై వైభవంగా నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ మహోత్సవాన్ని ఇంతా ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ మహోత్సవాన్ని కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పడమర వీధి జాతర కమిటీ అధ్యక్షులు చోడే బాలసుబ్రహ్మణ్యం (బాలు), కార్పొరేటర్ కర్రి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ కరణం గణేష్, ఏలూరు సర్వజన సమ్మేళన దక్షిణపు వీధి జాతర కమిటీ గౌరవ అధ్యక్షులు చలువాది బ్రహ్మయ్య,జాతర కమిటీ అధ్యక్షులు అద్దేపల్లి వెంకటేశ్వరరావు, జాతర కమిటీ సభ్యులు నగిరెడ్డి కాశీ నరేష్, పండు నాయుడు, స్థానిక జనసేన నాయకులు కూనిశెట్టి మురళి కృష్ణ, బోండా రాము నాయుడు, పైడి లక్ష్మణరావు, నూకల సాయి వివిధ డివిజన్లో ఇన్చార్జులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ కోదండ రామాలయంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు


ప్రజా భూమి ప్రతినిధి– ఆగిరిపల్లి



ఆగిరిపల్లి గ్రామం విజయవాడ రోడ్డులో గల శ్రీ అభయ కోదండ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు చక్రవర్తి ఆధ్వర్యంలో సూర్యోదయ వేళ స్వామివారికి సుప్రభాత సేవ, స్నపనాభిషేకం, విశేష అలంకరణలు నిర్వహించగా, అనంతరం సామూహిక తిరుప్పావై పారాయణం, కుంకుమ పూజ, అష్టోత్తర శతనామావళి ఘనంగా జరిగాయి. పూజల అనంతరం మహిళలు సంప్రదాయబద్ధంగా గొబ్బెమ్మల ఆటలు నిర్వహించగా, చిన్నారుల కోసం భోగి పళ్ళు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు గ్రామస్థులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనంతో ఆధ్యాత్మికానందాన్ని పొందారు. ధనుర్మాసంలో గొబ్బెమ్మలు భక్తి, గృహ సౌభాగ్యం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని, భోగి పళ్ళు చిన్నారుల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శుభఫలితాలు కలగాలని పెద్దలు ఆశీర్వదించే సనాతన సంప్రదాయమని ఆలయ పెద్దలు తెలిపారు. బుధవారం భోగి పండుగను పురస్కరించుకొని శ్రీ అభయ కోదండ రామాలయంలో గోదారంగనాధుల కళ్యాణం ఘనంగా జరుగనున్నట్లు, ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆలయ అర్చకులు చక్రవర్తి కోరారు.

### సంక్రాంతి పండుగ ప్రతి ఇంటికి సిరిసంపదలు తీసుకురావాలి

–మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆగిరిపల్లి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే మహా పండుగ సంక్రాంతి అని ఆయన అన్నారు. పంటలు చేతికొచ్చే ఈ కాలంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనందాన్ని పంచుకునే వేడుకగా సంక్రాంతి నిలుస్తుందన్నారు. భోగి మంటలు, రంగవల్లులు, గ్రామీణ సంప్రదాయాలతో ప్రతి ఇంటిలో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

### ఎటపాక వైటిసిలో ప్రారంభమైన సంక్రాంతి సంబురాలు



ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

ఏటపాక గ్రామంలో యూత్ ట్రైనింగ్ సెంటర్ లో సంక్రాంతి సంబురాలు ప్రారంభం అయినాయి. విద్యార్థులు ఉత్సాహంతో భోగి మంటలు వేసి, విద్యార్థులు , ఉపాధ్యాయులు చక్కని ముగ్గులు వేసినారు .ఈ కార్యక్రమంలో వై టి సి మేనేజర్ రవితేజ , అధ్యాపకులు దుర్గ ప్రసాద్, కావ్య , దుర్గా , స్వప్న, సుధారాణి , విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలపై కఠిన చర్యలు

- సంక్రాంతి ప్రయాణాల్లో ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలపై ఉక్కుపాదం కఠిన చర్యలు
- ఆర్ టీ సి ఛార్జీలకు మించి వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు
- ప్రయాణికుల రక్షణే లక్ష్యం అధిక ఛార్జీలపై ఫేర్ మానిటరింగ్ టీమ్‌లతో నిరంతర నిఘా
- తూర్పుగోదావరి జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం



సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టిందని తూర్పుగోదావరి జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్. సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత ఐదు రోజులుగా ఆర్ టి జి ఎస్ పర్యవేక్షణ వ్యవస్థతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫేర్ మానిటరింగ్ టీమ్స్ ద్వారా అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభిబస్, రెడ్‌బస్ తదితర యాప్ లు)లో ప్రైవేట్ బస్సుల ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఆర్ టి సి నిర్దేశించిన ఛార్జీలపై గరిష్టంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని, దానికంటే ఎక్కువ ధరలకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24x7 హెల్ప్‌లైన్ నెంబర్ – 92816 07001ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు, టికెట్ ధరలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు. ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు వెల్లడించారు. గత ఐదు రోజులుగా నిర్వహించిన ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన 13 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.1,30,000 రూపాయలు జరిమానా విధించామని, అలాగే పన్ను, పర్మిట్ తదితర నిబంధనలు ఉల్లంఘించిన 18 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.64,300 రూపాయలు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.ఈ ప్రత్యేక తనిఖీలు మరియు పర్యవేక్షణ ప్రక్రియ జనవరి 18 వరకు కొనసాగుతుందని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని ఆర్ సురేష్ స్పష్టం చేశారు.ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవం తమైన మరియు భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు

# భారత జనగణన-2027కు జిల్లాలో సన్నాహక చర్యలు ప్రారంభం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు సెన్సస్ అధికారుల నియామకం
- ఇంచార్జ్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్




ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

భారత జనగణన - 2027 నిర్వహణకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి జిల్లాలో అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి) వై. మేఘూ స్వరూప్ తెలిపారు.మంగళవారం న్యూ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో కేంద్ర ప్రభుత్వ డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ జె. నివాస్ పాల్గొనగా, అమరావతి నుంచి సర్వీసెస్ ప్రత్యేక చీఫ్ కార్యదర్శి ఎస్. కె. రావత్ హాజరయ్యారు. స్థానిక కలెక్టరేట్ నుంచి ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘూ స్వరూప్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారత జనగణన - 2027 నిర్వహణకు సంబంధించి కేంద్ర హోంశాఖ పరిధిలోని రిజిస్ట్రార్ జనరల్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆదేశాలు, అలాగే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖ ద్వారా జారీ చేసిన తేదీ 10.01.2026 ప్రకారం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. జనగణన - 2027కు జిల్లాలో అధికార యంత్రాంగం సిద్ధం చెయ్యడం జరుగుతుంది అని తెలియ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన మార్గదర్శకాలను పూర్తిగా అమలు చేస్తూ జనగణన - 2027ను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘూ స్వరూప్ తెలిపారు. సెన్సస్ మార్గదర్శకాలు మేరకు జిల్లాలో జనగణన పరిధుల నిర్ణయం, ఛార్జ్‌ల కేటాయింపు ప్రక్రియ త్వరలో పూర్తి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ మేఘూ స్వరూప్ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఛార్జ్ సెన్సస్ ఆఫీసర్లుగా మున్సిపల్ కమిషనర్లను, గ్రామీణ ప్రాంతాల్లో తహశీల్దార్లను నియమించనున్నట్లు వివరించారు. జిల్లా, ఉపవిభాగ, మండల, పట్టణ స్థాయిల్లో సెన్సస్ అధికారులుగా వివిధ శాఖల అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని ఆయన పేర్కొన్నారు. జనగణన ప్రక్రియ దేశానికి అత్యంత కీలకమైనదని, ప్రతి అధికారి కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సెన్సస్ చట్టం-1948 ప్రకారం విధులు నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వహించినట్లయితే చట్టపరమైన చర్యలు ఉంటాయని మేఘూ స్వరూప్ గుర్తు చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, కలెక్టరేట్ కో-ఆర్డినేషన్ సూపరింటెండెంట్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ శాస్త్రి, సెక్షన్ సహాయకులు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# గుండాటపైనే... కోడి పోరాడేది



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

సంక్రాంతిని సాంప్రదాయ బద్ధంగా చేసుకోవాలని నాయకులు, అధికారులు ప్రభుత్వం ఎంత పిలుపు ఇచ్చినా, ఆ మూడు రోజులు కోడి బరిలోకి రావాలిసిందే. నాయకుల పౌరషాలు కు కోడి పందాలు ప్రతీకగా నిలవాల్సిందే. గుండాట లే కోడి పందాలుకు కొండంత అండ పౌరషాలకు ప్రతికగా చరిత్ర లో కోడి పందాలు జరిగిన దాఖలాలు వుండగా, ప్రస్తుతం జూద వ్యాపారంగా సంక్రాంతి కోడి.పందాలు మారాయి. గుండాట అనే జూదం లేకుంటే కోడి పందాల బరులు నిర్వహణ కు ఏ ఒక్కరు ముందుకు వచ్చే అవకాశం లేదన్నది జగమెరిగిన సత్యం. పందాల ప్రాంగణం లో ఒక్కక్క గుండాట బోర్డ్ ఏర్పాటు చేసుకునేందుకు రోజుకి 50 వేల నుంచి లక్షకు పైగానే పలికింది. ఈ జూదం కానీ, ఇతర వ్యవహారాలు లేకుంటే కోడిపందాలు లేనట్లే. గుండాట బోర్డులు ఎన్ని ఉంటే అంత లాభం. ఆ మాదిరిగానే ఈ దఫా రేట్లు బాగా పలికాయని సమాచారం. ఎమ్మెల్యే తాలూకా ఈ దఫా కోడి పందాల నిర్వాహకులు కొత్త స్లోగన్ అమలులోకి తీసుకు వచ్చారు. కొడి పంధాల జరిగే బరుల పరిచయం క్రమం లో ఇతర అడ్డంకు లు లేకుండా మోటార్ సైకిళ్లపై దర్శనమిచ్చే విధంగా ఎమ్మెల్యే గారి తాలూకా అనే మాదిరి గా కోళ్ల బరులు కి కూడా ఎమ్మెల్యే గారి తాలూకా బరులుగా పిలుస్తున్నారు. ఇక ఎన్డీయే ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన దగ్గరనుంచి టీడీపీ జనసేన పార్టీలు తో పాటు తాజా గా బిజెపి ప్రతినిధులు కూడా తమకు గుర్తింపు రావాలన్న తపన తో ఈ ఏడాది బిజెపి కూడా నాయకులు కోళ్ల పందాల నిర్వహణ బరిలోకి తాజాగా సిద్ధ మవుతున్నారు.

**ప్రత్యేకాకర్షణగా మోటార్ బైకులు**

తాళ్లపూడి మండలం లో ఉన్న అతి పెద్ద బరిగా గుర్తింపు లోకి వచ్చిన మలకపల్లి బరిలో భారీ నజరానాలు ప్రకటించారు. మొదటి, రెండవ రోజు మోటార్ బైకులు మూడవ రోజు కార్ బహుమతులు ప్రకటించారు. కాగా మండలం ఇదే అతి పెద్ద భరిగా నిలవనుంది. వచ్చిన ప్రజలు కూర్చుని చూసేందుకు వీలుగా ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. తాళ్లపూడి మండలం లో ఏ నాయకునికి ఆ నాయకుడు పందాలు నిర్వహించడాన్ని తమ పరువుకు సంభందించిన అంశం గా భావిస్తుంటారు. అందు కె కత్తులు లేని, జూదాలు లేని సాంప్రదాయ కోడి పందాలు కు ఆ మూడు రోజులు పరోక్షంగా అవకాశం కలిగిస్తుంటారు. ప్రజలు ఆనందం తో గడుపుతుంటారు.

## ప్రత్తిపాడు మండలంలో కోడిపందాల బరులను ధ్వంసం చేసిన ప్రత్తిపాడు పోలీసులు



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

సంకాంత్రి సందర్భంగా కోడిపందేలు వేసేందుకు ప్రత్తిపాడు మండలం ధర్మవరం, శరభవరం,ఒమ్మంగి,లంపకలోవ గ్రామాల్లో సిద్ధం చేసిన కోడిపందేల బరులని సీఐ బి.ఎస్. అప్పారావు ఆధ్వర్యంలో ఎస్సై ఎస్. ఐ లక్ష్మి కాంతం,తహశీల్దార్ ఎం. సూర్యప్రభ ఆధ్వర్యంలో మంగళవారం ధ్వంసం చేశారు. దీనిలో భాగంగా బరులని ట్రాక్టర్ తో దున్నించారు.ఈ సందర్భంగా సీఐ బిఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మికాంతం మాట్లాడుతూ పండుగ పేరుతో కోడిపందేలు,జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సంక్రాంతి పండుగను శాంతియుతంగా కుటుంబంతో ఆనందంగా జరుపు కోవాలన్నారు. జూదాలు,కోడిపందేల జోలికి వెళ్లి ఆర్థికంగా నష్టపోవొద్దని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకరోజు ముందే సంక్రాంతి పండుగ...

- ముగ్గుల పోటీ పతంగు కుర్చీలాట కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి శ్రేణులు
- బహుమతులు అందించిన విజయ సాధన పబ్లిక్ స్కూల్, ఎస్ఐ రామకృష్ణ..

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని ఒకరోజు ముందే సంక్రాంతి ఉత్సవాలను ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షుడు వారి మిత్ర బృందం పోలీస్ పాత్రికేయుల సహకారంతో ముగ్గుల పోటీలు పతంగు ఎగరవేయడం కుర్చీలాట అనేక కార్యక్రమాలను నిర్వహించి ముగ్గుల పోటీలో మొదటి ఇద్దరికీ ఒక్కొక్కరికి 2000 రెండో బహుమతి ఇద్దరికి ఒక్కొక్కరికి1500 మూడో బహుమతి ఇద్దరికీ ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చివరిగా చివరిగా ఇద్దరికీ ఒక్కొక్కరికి 500 రూపాయలు అలాగే పతంగుల మొదటి బహుమతి వెయ్యి రూపాయలు రెండో బహుమతి 500 రూపాయలు మూడో బహుమతి 300 రూపాయలు చొప్పున విజయ సాధన పబ్లిక్ స్కూల్ ముగ్గుల పోటీలో మొదట బహుమతి గెలుచుకున్న వారికి ఇద్దరికీ ఒక్కొక్కరికి1500 రూపాయలు అందించడం జరిగింది ఎస్ఐ రామకృష్ణ వారి సతీమణి అలాగే మాజీ జెడ్పిటిసి కన్యకా పరమేశ్వరి మాజీ ఎంపీపీ



పోడియం అప్పారావు టిడిపి మండల ఉపాధ్యక్షుడు చెలకాని ఉమామహేశ్వరరావు చేతుల మీదగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పారి సోమయ్య, బిజెపి నాయకులు నోముల సత్యనారాయణ, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ హేమంత్, బొట్టు భాస్కర్ మడకం చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమల్లాపురం గిరిజన గ్రామంలో మురళిరాజు పర్యటన

## గిరిజన నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న వైఎస్ఆర్ సీపీ నాయకుడు మురళిరాజు

ప్రజా భూమి ప్రతినిధి-శంఖవరం


శంఖవరం మండలం పెద్దమల్లాపురం గ్రామం లో సంక్రాంతి కానుక పేరుతో సుమారు 100 మంది గిరిజన నిరుపేద మహిళలు కు చీరలు వైయస్సార్ సిపి నాయకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు మంగళవారం పంపిణీ చేశారు.ఈ



కార్యక్రమంలో పెద్దమల్లాపురం సర్పంచ్ గుండు నాగదేవి చెంచుబాబు ,పెద్దమల్లాపురం మాజీ సర్పంచ్ పసగొడుగుల నాగేశ్వరరావు ,ఎంపీటీసీ నాగేశ్వరరావు ,బౌవురువాక గ్రామ సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ ,వేళంగి సర్పంచ్ మేకల సుబ్బలక్ష్మి,సత్యనారాయణ ,రావులమ్మ ,లక్ష్మిమ్మ ,నూకరాజు ,రాజుబాబు ,స్టాలిన్ నానిపల్లి వెంకన్న ,వైస్సార్సీపీ ముఖ్య నాయకులు ,తదితరులు పాల్గొన్నారు

## ఎపిఎన్‌జిజిఓ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన ఆర్డీవో అఖిల.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ అధికారిణి దేవరకొండ అఖిల చేతుల మీదుగా ఎంపి ఎన్ జి జి ఒ అసోసియేషన్ డైరీ , క్యాలండర్ ను ఆవిష్కరించారు .ఈ మేరకు మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎంపి ఎన్ జిజిఒ అసోసియేషన్ అధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు ఉద్యోగులకు రావలసిన బకాయిలు విడుదలకు సంఘం చేసిన కృషి గురించి ఈసందర్భంగా వివరాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిక్కాల సూర్యారావు ,4 వ తరగతి ఉద్యోగుల సంఘము అధ్యక్షులు పి. ప్రసాద్ రామచంద్రపురం తాలూకా యూనిట్ కార్యదర్శి నయనాల శ్రీనివాసరావు ,ఉపాధ్యక్షులు ఇమ్మమ్ షరీఫ్ , డా.ప్రవీణ్ కార్యవర్గ సభ్యులు రోజమణి సి హెచ్ కామేశ్వరరావు , తదితర ఉద్యగులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా ప్రజల అందరికీ భోగి సంక్రాంతి కనుమ పండగల శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్

ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ



భోగి, సంక్రాతి, కనుమ పండుగల సందర్భంగా జిల్లా ప్రజలందరికీ ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ శుభాకాంక్షలు తెలియజేసారు. జిల్లా ప్రజలందరి జీవితాలలో సుఖ సంతోషాలు, భోగభాగ్యాలు పొంగి పొర్లాలని, పాడి పంటలతో జిల్లా సుభిక్షంగా విలసిల్లాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ తెచ్చిన నూతన ఉత్తేజంతో జిల్లా ప్రగతికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని పిలుపు నిచ్చారు.

## తాళ్లపూడిలో భావన ఋషి ఉత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మండల కేంద్రమైన తాళ్లపూడి లో పద్మాశాలీయుల దైవం భావన మహర్షి ఉత్సవాలను ఘనంగా జరిపేందుకు సన్నాహాలు పూర్తయ్యాయని ఉత్సవ కమిటీ పేర్కొంది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి సంక్రాంతి నేపథ్యం లో ఈ ఉత్సవాలు నిర్వహించటం తాళ్ళ పూడి పద్మ శాలీయులకు ఆనవాయితీ. దీనిలో భాగంగా 17 తేదీ వరకు ఈ కార్యక్రమాలు సాగుతాయని, ఈ సందర్భన్గా మెయిన్ రోడ్ నుండి పుష్కర్ ఘాట్ రోడ్ లో గల భావనా మహర్షి ఆలయం వరకు విద్యుద్దీపాలతో అలంకరించారు. ఐదు రోజులపాటు పూజాకార్యక్రమాల తోపాటు వినోద కార్యక్రమాలు జరగనున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఉదయం ఆలయం లో పూజా కార్యక్రమాల కు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ మరియు కమిటీ సభ్యులు నక్క అనురాధ, చిట్టిబాబు దంపతులు ఉత్సవాల కు శ్రీకారమ్ చుట్టి పూజలు చేపట్టారు. ఈ సందర్భం లో ఉత్సవ కమిటీ సభ్యులు ఎంపీటీసీ సత్యనారాయణ, ఉడతా వీరేంద్ర, నీలి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## తాడిపూడిలో సంక్రాంతి ముగ్గులు పోటీలు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

సంక్రాంతి సంబరాల్లో భాగంగా తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామం లో యువ నాయకులు సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు అద్వర్యం లో మంగళవారం భారీగా ముగ్గులు పోటీలు నిర్వహించారు. జరిగిన పోటీలలో మహిళలు, బాలికలు పాల్గొన్నారు. మహిళల కు ముగ్గులు పోటీలు చైతన్యాన్ని కలిగిస్తాయని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సై రామకృష్ణ, ఎన్ ఆర్ జి ఎస్ ఏ.పి.ఓ రమాదేవి, సొసైటీ కార్యదర్శి బొర్రా రామ చంద్రం తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. కొండబాబు తో సహా చెన్నా శ్రీను, ఆర్యవైశ్య సంఘం తాళ్లపూడి పట్టణ అధ్యక్షులు యాండపల్లి శేఖర్ లు బహుమతులను స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమనికి గ్రామ సర్పంచ్ నామా గోపాలం అతిథిగా విచ్చేసారు. నామ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ పుట్టినరోజు వేడుక.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ పుట్టినరోజు వేడుకని ఏలేశ్వరం లైన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ అనసూయ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ అనుసూరి మాట్లాడుతూ నిరుపేదలకు అభాగ్యులకు మెల్విన్ జోన్స్ అధ్వర్యంలో ఆనాడు సేవలందించారన్నారు. మానవసేవే మాధవ సేవగా భావించి ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్బును ఆయన ప్రారంభించారన్నారు. లైన్స్ క్లబ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఆయన ఎందరికో సేవలు అందించారని ఆయన చేసిన సేవలను మననం చేసుకుంటూ కొనియాడారు. ఆనాడు ప్రారంభించబడిన లైన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలలో పేద ప్రజలకు సేవ చేస్తూ ఇప్పటికీ ఆ సేవలను కొనసాగిస్తూ ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ సేవా భావంతో పనిచేస్తుందన్నారు. మెల్విన్ జోన్స్ పుట్టినరోజు సందర్భంగా ఏలేశ్వరం ఉన్న లైన్స్ క్లబ్ మంగళవారం 30 మంది నిరుపేద లకు 30 దుప్పట్లను క్లబ్ ప్రెసిడెంట్ అనుసూరి నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు తాళ్లూరి గొల్లజీరావు జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్ ఊరా రాజబాబు అలమండ దుర్గాప్రసాద్ గొల్లపూడి గణేష్ కప్పల నాగభూషణం తదితరులు పాల్గొని నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సంక్రాంతి సంబరాల్లో భాగంగా జిల్లా స్థాయిలో సంప్రదాయ క్రీడా పోటీలు

- జిల్లా క్రీడా సాధికారిక అధికారి డి.ఎమ్ ఎమ్ శేషగిరి
- పిల్లల్లో శారీరక దారుఢ్యం, మానసిక పరిపక్వతకు గ్రామీణ క్రీడలు అవసరం
- మెప్మా పిడి టి. కనక రాజు

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వం సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించే దిశగా సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించాలని జారీ చేసిన ఆదేశాల మేరకు, జిల్లా స్థాయిలో వివిధ సంప్రదాయ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా సాధికారిక అధికారి డి.ఎం.ఎం. శేషగిరి తెలిపారు. మంగళవారం స్థానిక ఎస్.కె.వి.టి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మెప్మా - క్రీడా సాధికారిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కర్ర సాము, కత్తి సాము, కర్ర బిళ్ళ, ఏడు పెంకుల ఆట, గాలిపటాల ఎగరేవేత, స్కిప్పింగ్, టగ్ ఆఫ్ వార్ తదితర సంప్రదాయ క్రీడా పోటీలను నిర్వహించారు. భోగి మంటలు వేసి సంక్రాంతి పండుగ శోభను తీసుకుని రావడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెప్మా పిడి టి. కనక రాజు మాట్లాడుతూ, చిన్నపిల్లల్లో సహజంగా ఉన్న క్రీడా ఆసక్తిని గుర్తించి ప్రోత్సహించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం సమిష్టిగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ క్రీడలు ఆడటం వల్ల పిల్లల్లో సృజనాత్మకత పెరగడమే కాకుండా, ఓటమిని స్వీకరించి గెలుపు వైపు ప్రయాణించే మానసిక పరిపక్వత కూడా అలవడుతుందన్నారు.నేటి ఆధునిక కాలంలో అనేక ప్రైవేట్ పాఠశాలల్లో క్రీడా మైదానాల లేమి కారణంగా పిల్లలు తరగతి గదులకే పరిమితమవుతున్నారని, వందకి ఒకటి రెండు మార్కులు తగ్గినా పిల్లలను ప్రశ్నించే తత్వం నుంచి తల్లిదండ్రులు బయటికి రావాలని సూచించారు. పిల్లలకు మరింత ప్రోత్సాహం అందించే విధంగా తల్లిదండ్రులు, సంరక్షకులు ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మన గ్రామీణ సంస్కృతిలో భాగమైన సంప్రదాయ క్రీడల్లో పిల్లలను పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు.ప్రతి ఒక్కరికీ తల్లి లాంటిది పల్లె అని పేర్కొన్న ఆయన, ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడటం ద్వారా శారీరక దారుఢ్యం తో పాటు మానసిక పరిపక్వతను సాధించగలరన్నారు. చిన్న చిన్న సంఘటనలు, ఓటములను తట్టుకునే స్థాయి లేకపోవడం వల్ల చిన్నపిల్లలు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు ఇక్కడ జరుగుతున్న క్రీడలను చూస్తుంటే తన చిన్నతనం మరోసారి గుర్తుకు వచ్చిందని తెలిపారు. గ్రామీణ క్రీడలు ఆడటం వల్ల శారీరకంగా ఎంతో దృఢంగా ఉండేవారమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడా సాధికారిక అధికారి డి.ఎం.ఎం. శేషగిరి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని మన సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సంబరాలను చేపట్టడం అభినందనీయమన్నారు. అంతరించిపోతున్న సంప్రదాయ క్రీడలకు తిరిగి గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. తొక్కుడు బిళ్ళ, తాళ్ల ఆట (టగ్ ఆఫ్ వార్), కర్ర బిళ్ళ, కత్తి సాము, కర్ర సాము, గోటి బిళ్ళ, గాలిపటాలు, స్కిప్పింగ్ వంటి క్రీడల్లో పిల్లలు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందకర మన్నారు. ఈ క్రీడలను పిల్లలకు అలవాటు చేయడంతో పాటు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను కూడా వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాచీన క్రీడలు కేవలం అమ్మవారి జాతర్లకే పరిమితం అవుతున్న పరిస్థితి ఉందని, వాటికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.సంక్రాంతి సంబరాలు క్రీడా పోటీలలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

బుధవారం 14 జనవరి 2025


## చిలకం మధుసూదన్ రెడ్డిని సన్మానించిన టిడిపి నాయకుడు తలారి రమేష్ (వంట)



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని 32వ వార్డు టిడిపి నాయకులు తలారి రమేష్ మంగళవారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి మకర సంక్రాంతి శుభాకాంక్షలును తలారి రమేష్ తెలిపారు. తలారి రమేష్ (వంట) మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ధర్మవరంలోని జనసేన పార్టీ కార్యాలయం ఆవరణంలో ముగ్గుల పోటీ కార్యక్రమంలో నిర్వహించారు. ముగ్గుల పోటీకి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన 36వ వార్డు ఇన్చార్జి కోటిరెడ్డి రాజారెడ్డి, టీడీపీ నాయకులు తలారి రమేష్( వంట), బాల నాగరాజు, చంద్రశేఖర్, శ్రీరాములు, నారాయణస్వామి, విజయ్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## బలవంతపు భూసేకరణ ఆపాలి

### కొండూరులో పట్టు రైతు సంఘం డిమాండ్



ప్రజాభూమి, లేపాక్షి:

మండల పరిధిలోని కొండూరులో ప్రభుత్వం బలవంతపు భూసేకరణ ఆపాలని పట్టు రైతు సంఘం, జలసాధన సమితి ఆధ్వర్యంలో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు సిద్ధారెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సచివాలయాల్లో భూముల విషయాన్ని నోటీసు బోర్డుల్లో అంటించడం దారుణమన్నారు. ఈ నోటీసులు గమనిస్తే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్న భూముల ధర ఎంతో తెలుపలేదన్నారు. ఏ పరిశ్రమలు స్థాపిస్తారో పేర్కొనలేదన్నారు. స్థానికులకు ఎటువంటి ఉద్యోగం ఇస్తారో చెప్పలేదన్నారు. భూసేకరణ సమస్యను కొండూరు, హిందూపురం రూరల్ మండల పరిధిలోని బాలంపల్లి, చలివెందల, మలుగూరు రైతులు ఐకమత్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జలసాధన సమితి నాయకులు చైతన్య గంగిరెడ్డి మాట్లాడుతూ, రైతుల అంగీకారం లేకుండా భూములను స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు. బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. ప్రజలు, రైతులు ముందుకు రావాలన్నారు. ఏఐకేకే ఎం ఎస్ నాయకులు రంగనాయకులు మాట్లాడుతూ, ఈ సమస్య కొండూరు రైతులది మాత్రమే కాదన్నారు. భూములు కోల్పోతున్న రైతులందరూ ఐకమత్యంగా సమస్య పరిష్కారానికి పోరాడాలన్నారు. కొడికొండ చెక్పోస్టులో వేలాది ఎకరాలు భూములను పరిశ్రమల కోసంసేకరించి స్వలాభానికి వాడుకుంటున్నట్లు విమర్శించారు. రైతుల నుండి బలవంతపు భూసేకరణను ఆపాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు చలపతి, మీరా ఖాన్, కొండూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## భోగి మంటలకు ప్లాస్టిక్ ను వాడవద్దు

### -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పురపాలక సంఘం పరిధిలో భోగిమంటలకు ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించవద్దని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ప్రజలకు సూచించారు. మంగళవారం తన చాంబర్ లో ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి పండుగ సందర్భంగా, భోగి రోజున భోగి మంటలు వెలిగించడం ఆచారంగా వస్తోందని చెప్పారు. అయితే పలు ప్రాంతాల్లో ప్రజలు భోగిమంటలకు కలపకు బదులు ప్లాస్టిక్, రబ్బరు, ట్యూబ్లు, టైర్లు, ఇతర ప్రమాదకర వ్యర్థాలు సాధారణ వ్యర్థాలను కూడా తగలబెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, టైర్లు, ట్యూబులు ఉపయోగించడం వల్ల తీవ్రమైన వాయు కాలుష్యం చోటు చేసుకోవడంతో పాటు ప్రజలకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు ప్రమాదకరమైన వ్యర్థాలను కాకుండా పొడి కలప, వ్యవసాయ అవశేషాలను మాత్రమే ఉపయోగించి పర్యావరణ అనుకూలమైన రీతిలో భోగిని జరుపుకోవాలని సూచించారు. పట్టణ ప్రజలందరూ సాంప్రదాయ రీతిలో పండుగను జరుపుకోవాలని కమిషనర్ మల్లికార్జున కోరారు.

## మాస్టర్ ప్లాన్ సరిచేసి న్యాయం చేయండి

### -మున్సిపల్ చైర్మన్ కు విన్నవించిన నింకంపల్లి వాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని నింకంపల్లిలో మాస్టర్ ప్లాన్ ను సరిదిద్ది న్యాయం చేయాలని సంబంధిత కాలనీ వాసులు విన్నవించారు. మంగళవారం ఈ మేరకు స్థానికులు మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్ ను కలిసి తమ అగచాట్లను వివరించారు. నింకంపల్లి రోడ్డులో నివాసం ఉంటున్న కాలనీ ప్రాంతంలో ఇటీవల 60 అడుగుల రోడ్డు మాస్టర్ ప్లాన్ లో ఉందని అధికారులు తమకు తెలియజేయడం జరిగిందన్నారు. అయితే ఇప్పటివరకు అక్కడ మాస్టర్ ప్లాన్ లో 60 అడుగుల రహదారి ఉన్నట్లు తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. అధికారులు మాస్టర్ ప్లాన్ లో 60 అడుగుల రహదారి ఉన్నట్లు చెప్పడం తమను తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఇక్కడున్న పరిస్థితులకు అనుగుణంగా 60 అడుగుల రోడ్డు అవసరము లేదని, అయితే నివాసాల మధ్యలో ఎందుకు మాస్టర్ ప్లాన్ అలా రూపొందించారి అంతపట్టడం లేదని వాపోయార. ఆ ప్రాంతం నివాసాలను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ సరిచేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జునలకు వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ, గతంలో మాస్టర్ ప్లాన్ రుపొందించే విధానంలో నివాసాల మధ్య 60 అడుగుల రోడ్డు ఉన్నట్ల సూచిస్తుందన్నారు. అయితే అన్ని విధాలా పరిశీలించి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లి వచ్చే కౌన్సిల్లో దీన్ని సరిచేయడానికి కౌన్సిల్ ఆమోదం తీసుకొని ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు .అలాగే హిందూపురం ముద్దిరెడ్డిపల్లి చౌడేశ్వరి కళ్యాణమంటపం వెనుక కూడా ఇలాగే నివాసాల మధ్యలో ప్రయోజనం లేని చోట మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని, దాన్ని కూడా కౌన్సిల్లో ఉంచి సరి చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం చర్యలకు ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నింకంపల్లి కాలనీవాసులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు

### ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేసిన చిలకం దంపతులు



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని నూతన జనసేన పార్టీ కార్యాలయం ఆవరణం నందు ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా సంక్రాంతి ప్రత్యేక ముగ్గుల పోటీలు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి దంపతుల సమక్షంలో నిర్వహించబడింది. ఈ ముగ్గుల పోటీలకు జడ్జిలుగా ఉపాధ్యాయులు కరుణ, లత, వీరనారమ్మ వ్యవహరించి పర్యవేక్షణ వహించారు. చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా తరఫున సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ధర్మవరం పట్టణానికి చెందిన మొత్తం పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా చిన్నారులు అలరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు ప్రత్యేకంగా బుక్ మరియు విజేతలు ప్రథమ బహుమతి కే. పద్మావతి రూ.10,016, ద్వితీయ బహుమతి కే.






ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరికీ జనసేన పార్టీ 115 మంది మహిళా పోటీదారులు ఈ ముగ్గుల మాస్టర్‌తో కలిసి డాన్సులు ప్రదర్శించి ప్రేక్షకులను పెన్‌లను అందజేశారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన ప్రసన్నలక్ష్మి, 5016 తృతీయ బహుమతులు ఎస్. సాయి సుష్మ, సాయి కీర్తి రూ.2,016 నగదును అందజేశారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రత్యేక బహుమతి క్రింద హాట్ బాక్స్ లను అందజేయడం జరిగింది.

## జాయింట్ కలెక్టర్, ఎస్పీలను కలిసిన పరిటాల శ్రీరామ్

- అనంతపురం జిల్లా జేసీ బదిలీ నేపథ్యంలో శ్రీరామ్ భేటి
- శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీతో మర్యాదపూర్వక భేటి
- పలు అంశాల గురించి చర్చించిన పరిటాల శ్రీరామ్
- విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ కి ఘనంగా సత్కారం







ప్రజా భూమి, ధర్మవరం

అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లతో ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. మంగళవారం అనంతపురంలో క్యాంప్ కార్యాలయానికి వచ్చి జేసీని ఆయన ఛాంబర్ లో కలిశారు. తాజాగా ఆయన శ్రీ అన్నమయ్య జిల్లాకు బదిలీ అయిన నేపథ్యంలో శ్రీరామ్ కలిశారు. జిల్లాలో బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను పుట్టపర్తిలోని ఎస్పీలో కార్యాలయంలో కలిశారు. ధర్మవరం నియోజవర్గంలోని పలు అంశాల గురించి చర్చించారు. శాంతి భద్రతల విషయంలో తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని శ్రీరామ్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ ను కూడా పరిటాల శ్రీరామ్ కలిశారు. ఆయన సీజీఎంగా పదోన్నతి పొందగా.. పుట్టపర్తి లోని సాయి ఆరామంలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సంపత్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. జిల్లాలో విశేషమైన సేవలందించారని.. ఇందుకు ప్రజల తరుపున శ్రీరామ్ కృతజ్ఞతలు చెప్పారు. జేసీ, ఎస్పీ, ఎస్ఈలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు కూడా తెలిపారు...

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో రథ మండపం భూమి పూజ చేసిన మంత్రి సత్య కుమార్





ప్రజాభూమి, ధర్మవరం

శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయంలో ధర్మవరం;; పట్టణములోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో నిర్మించనున్న రథ మండపం (నూతన వాహనమంటపము) నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్మి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో మంత్రి భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పురాతన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో శిథిలావస్థకు చేరుకున్న పాత వాహనమంటపాన్ని తొలగించి, భక్తుల సౌకర్యార్థం నూతన వాహనమంటపం నిర్మాణానికి తాను శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. స్వామివారి కరుణ, కటాక్షాలు ధర్మవరం నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, రైతుల పంటలు ఎటువంటి విపత్తులు లేకుండా సమృద్ధిగా పండాలని, యువతకు ఉపాధి అవకాశాలు కలగాలని, ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు మెరుగుపడాలని స్వామివారు ఆశీర్వదించాలని వారు కోరారు. అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సంక్రాంతి ప్రతి ఇంటా సుఖశాంతులు, అష్టైశ్వర్యాలు తీసుకురావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. రైతుల సాగునీటి గురించి విలేకరులతో మంత్రి మాట్లాడుతూ.. రైతులకు సాగునీటి సమస్యలు లేకుండా అవసరమైన నీటిని అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గతంలో జిల్లేడు బండ రిజర్వాయర్ నిర్మాణంలో రైతుల భూములను అనుమతి లేకుండా స్వాధీనం చేసుకొని, సరైన పరిహారం ఇవ్వకుండా అన్యాయం చేశారని విమర్శించారు. ప్రస్తుతం ఆ రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రైతులకు పూర్తిస్థాయి పరిహారం చెల్లించిన తరువాతే ఏ ప్రాజెక్టు అయినా ముందుకు వెళ్తాం అని స్పష్టం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తున్నారని ప్రశంసించారు. మంత్రి లోకేష్, పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్ రెడ్డి తదితరుల సహకారంతో ధర్మవరం అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అడహాక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ ఆలయ ఈవో వెంకటేశులు, స్టూడియో రాము, పోరాళ్లల్ల పుల్లయ్య బృందం, కొత్త హరి, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలు

### -హాజరైన మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని గుడ్డం రంగనాథ స్వామి దేవాలయ ఆవరణలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని శ్రీ రాజలక్ష్మ మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ప్రత్యేకంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద మహిళలు పాల్గొని ఆలయ ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులు, పూల అలంకరణలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. నాటి ఆచారాలతో వంటకాలు, కోలాటం తదితర ఆటలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, సంక్రాంతి లాంటి సంప్రదాయ పండుగలు అందరూ ఒక్కతాటిపైకి తీసుకువస్తాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలన్నారు. స్థానిక ప్రముఖులు, మహిళా సంఘాల సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు.

## అడవులను సంరక్షించుకోవాలి

### - : ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ




ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

అడవులకు అగ్గి పడకుండా చూసుకునే బాధ్యత అందరి మీద ఉందని, అడవులను కాపాడుకోవాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ అటవీశాఖ ఆధ్వర్యంలో అడవికి నిప్పు, మానవాళికి ముప్పు అనే ఫైర్ అవేర్నెస్ పోస్టర్ ను ఇంఛార్జి జిల్లా కలెక్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడవికి నిప్పు, మానవాళికి ముప్పు అని, అడవిలో కాలిపోవడం ద్వారా నష్టాలు నష్టాలు ఉన్నాయని, అడవులను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అటవీశాఖ అధికారి టి.చక్రపాణి, అనంతపురం సామాజిక వన విభాగం డిఎఫ్ఓ గురు ప్రభాకర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్, డిప్యూటీ రేంజ్ అధికారి, సెక్షన్ అధికారి, బీట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం మరమ్మత్తుల కారణంగా మార్పు



ప్రజాభూమి ,ఎన్.పి కుంట

మరమ్మత్తుల కారణంగా తాసిల్దార్ కార్యాలయం సచివాలయం 2 లోకి మార్పు చేయడం జరుగుతుందని తహసిల్దార్ దేవేంద్ర నాయక్ తెలిపారు కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యా లయం మరమ్మత్తులు పూర్తి అయ్యేవరకు నంబుల పూలకుంట సచివాలయం 2 లో కార్యాలయం ఉంటుందని గ్రామస్తులు గమనించవలసిందిగా మండల ప్రజలకు తాసిల్దార్ తెలిపారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
బుధవారం 14 జనవరి 2025

# గంజాయి తో సమాజానికి ముప్పు

## -యుటిఎఫ్ కరపత్రాలను ఆవిష్కరించిన సీఐ సీతారామిరెడ్డి,ఎం.ఈ.ఓ రామానాయుడు

ప్రజాభూమి,పులివెందుల




గంజాయి మహమ్మారి సమాజానికి తీవ్ర ముప్పు అని, దానిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ఉపాధ్యాయులు,ప్రజలు తమ వంతు పాత్రను పోషించాలని పులివెందుల సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి,మండల విద్యాశాఖాధికారి రామానాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం అర్బన్ పోలీస్ స్టేషన్లో యుటిఎఫ్ రూపొందించిన బావి భారత పౌరులను గంజాయి బారి నుండి కాపాడుకుందాం అనే కరపత్రాలను వారు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చాప కింద నీరులా విస్తరిస్తున్న గంజా యితో సమాజానికి తీవ్రమైన ముప్పు వాటిల్లను న్నదని, దాని బారి నుండి విద్యార్థులను, యువత ను కాపాడటం ద్వారా రాష్ట్ర భవిష్యత్తును రక్షించుకుందామంటూ సామాజిక ఉద్యమం పేరుతో యుటిఎఫ్ కరపత్రాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. సమస్యలను, ఒత్తిడిల ను అధిగమించలేకపోవడం, పోటీని తట్టుకోలేక పోవడం, కుటుంబాలలో భావోద్రేకాలను పంచుకునే స్వేచ్ఛ లేకపోవడం, ఆన్లైన్ గేమ్స్, సోషల్ మీడియా వ్యసనం, సైబర్ ప్రభావం వల్ల విద్యార్థులు, యువత ప్రత్యేక ఆనందం పేరుతో గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. గంజాయి నిరోధానికి ప్రభుత్వం చర్యలు చేపడుతు న్నా దాని ప్రభావం రోజురోజుకు పెరగడమే కాకుండా ఆనందంగా గడుపుతున్న కుటుంబాల్లో కల్లోలాలను సృష్టిస్తున్నదని పేర్కొన్నారు. గంజాయి మహమ్మారి ఎంతోమంది యువకుల జీవితాలలో చీకటిని నింపి, వారి జీవితాలను నాశనం చేస్తున్న దన్నారు. గంజాయి వల్ల యువత విచక్షణ కోల్పో వడమే కాకుండా, సహనాన్ని కోల్పోయి సంఘ విద్రోహ శక్తులుగా మారిపోతున్నార న్నారు. విద్యార్థులు, యువత గంజాయి లాంటి మారక ద్రవ్యాల వైపు వెళ్లకుండా చైతన్య పరచడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని వారు పిలుపునిచ్చారు. యుటిఎఫ్ పులివెందుల ప్రాంత కన్వీనర్లు రామాంజనేయులు, రమేష్ బాబు, హెచ్ ఆర్ పి సి ఐ కడప జిల్లా చైర్మన్ దేరంగుల రాజ కుల్లాయప్ప మాట్లాడుతూ గంజాయి ప్రభావం రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నదన్నారు. ఒకప్పుడు ఎక్కడో చాటు మాటుగా సాగిన గంజాయి ప్రయాణం నేడు పాఠశాల పరిసరాల వరకు వచ్చి చేరిందన్నారు. విద్యార్థులు, యువత గంజాయికి బానిసలుగా మారి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. గతంలో సిగరెట్ రూపంలో మాత్రమే లభించే గంజాయి నేడు చాక్లెట్స్, బిస్కెట్స్ రూపంలో పాఠశాలలు, కళాశాలల వద్ద దొరకడం తీవ్రమైన ప్రమాదానికి సంకేతమన్నారు. విద్యార్థులను, యువతను టార్గెట్ చేసి తమ సామ్రాజ్యాన్ని మరింత విస్తరించే పనిలో గంజాయి ముఠాలు వ్యవహరిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. గంజాయిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై గంజాయి మాఫియా దాడులకు తెగబడిన సంఘటనలు సైతం గతంలో రాష్ట్రంలో చోటు చేసుకున్నాయన్నా రు. వీటిని నిరోధించడం కోసం ప్రభుత్వం చేపట్టే చర్యలు సత్ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. గంజాయి వల్ల ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే స్పందించడం కాకుండా గంజాయి నిరోధానికి పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గంజాయి మాఫియా ఆగడాలను అరికట్టేందుకు వారిపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. గంజాయి మాఫియా పై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు, గంజాయి సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ అవగాహన క్యాంపులను నిర్వహించాలని వారు కోరారు. గంజాయి నిరోధానికి యుటిఎఫ్ తన వంతు పాత్రను పోషిస్తుందని తెలిపారు.

# తెలుగు మహాసభల్లో బంగారు పతకం పొందిన బొల్లు రామ్ మోహన్ రాయల్ ను సన్మానించిన డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

డాక్టర్ ప్రసాద్ చారిటబుల్ చైర్మన్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి బొల్లు రామ్మోహన్ రాయల్ తన నివాసంలో ఘనంగా దృశ్యాలవ పూలమాలతో సత్కరించి కొనియాడడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ అమరావతిలోని సత్యసాయి సిరిచువల్ ఆవరణలో కరుణ శ్రీ వేదికపై నిర్వహించిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో బంగారు మోడల్ ప్రశంస పత్రము పొందడం మన రాయల్ వారి కుటుంబ సభ్యులందరికీ కూడా గర్వకారణం అని కవి రచయిత అయినా బొల్లు రామ్మోహన్ ని కొని పొగిడారు ఈ కార్యక్రమంలో మల్లెపల్లె సాగినేని రమణ రాయల్ సుబ్బరాయుడు రాయల్ సుబ్రమణ్యం రాయల్ సూర్య ప్రసాద్ రాయల్ రఘు రాయల్ వెంకటసుబ్బయ్య రాయల్ నరేంద్ర రాయల్ కూడా పాల్గొనడం జరిగింది ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకి మన రాయల్ వారి కుటుంబీకులు అందరూ కూడా అన్ని విధాలుగా సహకారంగా ఉంటామని ఉండాలని కోరుకుంటున్నాను ఉంటాము అని వారు అన్నారు.

# ఉల్లి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

## ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

### -ప్రజా సమస్యల పరిష్కారంకోసమే ప్రజా దర్బార్ - ప్రజా దర్బార్ లో బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



ఉల్లి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కూటమి ప్రభు త్వమని,ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, రాష్ట్రంలో వైకాపా పార్టీని ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. మంగళవారం సింహాద్రిపురం ఆయన స్వగృహంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని , వారిచ్చిన అర్జీలనుస్వీకరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లి రైతులకు ప్రభుత్వం ఎకరాకు 20,000 చొప్పున వారి ఖాతాలలో జమ్మచేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వైకాపా పార్టీని నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరన్నారు. ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసు కుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అన్నారు. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. పులివెందుల నియోజకవర్గంలో వైకాపా నుండి టిడిపిలోకి చేరికలు జరుగుతూనే ఉన్నాయి అన్నారు. ప్రతి ఒక్కరికి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అన్నారు. పండుగ ను ఆనందచవంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాభూమి, వేంపల్లె



సంక్రాంతి సంబరాలు నిర్వహణలో భాగంగా స్థానిక పట్టణంలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి అనుసంధానంలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణములో మంగళవారం దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, దేవత మూర్తుల వేషధారణ, ముగ్గుల పోటీలు మరియు లెమన్స్ స్పూన్ ఆటల పోటీలు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.సుభాష్, దేవస్థాన చైర్మన్ పీవీ.రమణలు తెలిపారు. సదరు పోటీల యందు గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, తలిశెట్టి జిల్లా ప్రజా పరిషత్ (బాలుర, బాలికల) పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వారి ఉపాధ్యాయ బృందం, దేవస్థానం ప్రధాన అర్చకులు హరిప్రవీణ్, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డా. ఎన్.తులసి రెడ్డి

ప్రజాభూమి, కడప సిటీ :



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించాలని, రాష్ట్ర ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పదోన్నతులు, విద్యాసంస్థల్లో ప్రవేశాలు వంటి విషయాలలో స్థానిక, స్థానికేతర కోసం రాష్ట్రాన్ని ఆరు జోన్లుగా విభజించడం జరిగిందన్నారు ఇందులో స్థానికతకు 95% స్థానికేతరకు ఐదు శాతం అన్నారు. జోన్ 1 కింద శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం విశాఖ, అనకాపల్లి జిల్లాలు, జోన్ 2 కింద అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాలు, జోన్ 3 కింద పశ్చిమగోదావరి ఏలూరు,ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు ఉన్నాయన్నారు. గుంటూరు,పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు జూన్ 4 కింద, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య,కడప జిల్లాలు జూన్ 5 కింద, కర్నూలు,నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాలు జూన్ 6 కింద ఉన్నాయి. రాజధాని అమరావతి జోన్ 4 పరిధిలోకి వస్తుంది. రాష్ట్ర రాజధానిలో విద్యా వకాశాలు, ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. రాజధాని ప్రాంతం రాష్ట్రమంతటికీ సంబంధించింది. కాబట్టి రాష్ట్ర ప్రజలందరికీ సమాన అవకాశాలు వచ్చే విధంగా రాజధాని ఉండే ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించడం సమంజసం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాదు నగరంలోని రాష్ట్ర సచివాలయాన్ని,అసెంబ్లీని, హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్స్ ను ఫ్రీ జోన్గా ప్రకటించడం జరిగింది . అదే మాదిరి విభజిత ఆంధ్రప్రదేశ్లో రాజధాని అమరావతిలోని రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ,హెడ్ అఫ్ ద డిపార్ట్ మెంట్స్ ను ఫ్రీ జోనుగా ప్రకటించాలని తులసి రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

# తప్పిపోయిన బాలుడిని అర గంటలోనే తల్లిదండ్రులకు అప్పగింత

## -వన్ టౌన్ సి.ఐ చిన్న పెద్దయ్య

### పోలీసులకు కృతజ్ఞతలు తెలి పిన బాలుడి తల్లిదండ్రులు

ప్రజా భూమి, కడప సిటీ :



కడప నగరంలోని మద్రాస్ రోడ్ లో సోమవారం సాయంత్రం షాపింగ్ కు వచ్చిన గంజికుంట కాలనీ కి చెందిన దంపతులు మహేష్ బాబు, మౌనిక తమ బాలుడు రిషికేష్ (5) ఆచూకీ తెలియకపోవడంతో వెంటనే వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్యకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేసిన వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య స్వయంగా రంగంలోకి దిగి గాలింపు చేపట్టారు. సి.సి కెమెరాలను జల్లెడ పట్టారు. ఈ క్రమంలో షాపింగ్ కు వచ్చిన మరో వ్యక్తి అక్బర్ కుమార్తె బాలుడు రిషికేష్ ను గుర్తించి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి సురక్షితంగా సి.ఐ చిన్నపెద్దయ్య కు అప్పగించింది. బాలుడి మిస్సింగ్ సుఖాంతం కావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అక్బర్ కుమార్తెను వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ప్రత్యేకంగా అభినందించారు. రిషికేష్ ను కడప వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య తల్లిదండ్రులకు అప్పగించారు. రిషికేష్ ను సురక్షితంగా తమ చెంతకు చేర్చిన వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య కు, అక్బర్ కుమార్తె కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపి ఫైబర్ నెట్ మాజీ చైర్మన్ జీవి. రెడ్డిని కలిసిన టిడిపి యువ నాయకుడు




ప్రజాభూమి, వేముల

హైదరాబాద్ లోని బంజారాహిల్స్ నందు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సీనియర్ న్యాయవాది, ఏపీ ఫైబర్ నెట్ మాజీ చైర్మన్ జీవిరెడ్డి ని మంగళవారం టిడిపి యువ నాయకుడు ఎమ్. వేణుగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ప్రమాదవశాత్తు అగ్ని మంటల్లో కారు దగ్ధం

ప్రజాభూమి, వేంపల్లి



వేంపల్లె లోని క్రిష్టియన్ కాలనీలో పార్కింగ్ చేసిన మారుతి 800 కారు ప్రమాదవశాత్తు అగ్ని మంటల్లో దగ్ధమైంది. స్థానిక క్రిష్టియన్ కాలనీకి చెందిన నాగేంద్ర కు చెందిన కారు మంగళవారం వైర్లు షార్టేజ్ వలన పార్కింగ్ చేసిన కారులో నుండి మంటలు వ్యాపించాయి. దీంతో ఘటనను చూసిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. అయితే ఫైర్ వాహనం అందుబాటులో లేక పోవడంతో స్థానికులే కలిసి కారులో చెలరేగిన మంటలను నీటితో ఆర్పి వేశారు. అగ్ని మంటల్లో కారు పూర్తిగా కాలి పోవడంతో దాదాపు రూ.70 వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు నాగేంద్ర తెలిపారు. కారుకు సంబంధించిన రికార్డులు కూడ కారులోనే ఉండడంతో రికార్డులు పూర్తిగా కాలి పోయినట్లు చెప్పారు.

# హెల్మెట్లు ధరించండి ప్రాణాలను కాపాడుకోండి

## - లక్కిరెడ్డిపల్లె సీఐ కృష్ణంరాజు నాయక్




ప్రజా భూమి బ్యూరో లక్కిరెడ్డిపల్లి

హెల్మెట్ ధరించడంతో ప్రమాదాలలో ప్రాణాలు నుండి బయటపడవచ్చు అని లక్కిరెడ్డిపల్లె సిఐ కృష్ణంరాజు నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మర్రిచెట్టు వద్ద నుండి లక్కిరెడ్డిపల్లె ఎస్సై గోల్కొండ శోభతో కలిసి పోలీస్ సిబ్బంది,ద్విచక్ర వాహనదారులు లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలి వరకు హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించి,వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణంరాజు నాయక్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పురస్కరించుకుని పట్టణాల నుండి గ్రామాలకు వచ్చే ద్విచక్ర వాహనదారులు వారి ప్రయాణాలలో తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగం ప్రమాదకరమని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వకుండా జాగ్రత్త పడాలన్నారు. హెల్మెట్ ధరించడం తో చిన్నచిన్న ప్రమాదాలే కాకుండా పెద్ద ప్రమాదాల నుండి కూడా బయటపడవచ్చునని అన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని సూచించారు. హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదని, హెల్మెట్ లేనిపక్షంలో తప్పక అపరాధ రుసుము కట్టాల్సి ఉంటుందని అన్నారు. కావున ప్రతి వాహనదారుడు వారి రోజు వారి ప్రయాణంలో హెల్మెట్ వాడకం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బాలరాజు, గంగాధర్, ఫయాజ్, ఫిరోజ్, ద్విచక్ర వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాద్రి స్వామి పీఠాధిపతిగా నియామకం హర్షనీయం

ప్రజాభూమి,పులివెందుల



కాలజ్ఞాని సంఘసంస్కర్త శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం 12 వ మఠాధిపతిగా శ్రీ శ్రీ శ్రీ వీరభోగ వసంత వెంకటాద్రి స్వామి వారిని నియామకం చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ ధార్మివిక పరిషత్ అధికారిక ఉత్తర్వులు విడుదల చేయడం చాలా సంతోషదగ్గ విషయమని మాజీ కౌన్సిలర్ పొట్టి పార్టీ మాధవాచారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాసేపట్లో బాధ్యతలు తీసుకోనున్న శ్రీ వెంకటాద్రి స్వామి నాలుగేళ్లుగా మఠాధిపతి నియామకం అంశం వివాదంలో ఉన్న సమయంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవా దాలు తెలియజేస్తున్నా అన్నారు. ఎన్నో సంవత్స రాల నుండి వివాదంలో నడుస్తూ ఈరోజు మఠాధి పతిగా వీర భోగ వసంత వెంకటాద్రి స్వామిని నియమించడం సంతోషకరమన్నారు.

# షటిల్ టోర్నీ విజేతలకు బహుమతులు

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలో వైయస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా రాజేష్ మరియు విజయ్ ( సెటిల్ రాకర్స్ ) ఆధ్వర్యంలో పులివెందుల మండల స్థాయిలో జరిగిన షటిల్ టోర్నమెంట్ పోటీలు సోమవారం ముగిశాయి. పులివెందుల మండలం నుంచి పలు జట్లు పోటీలలో పాల్గొ న్నాయి. మండల స్థాయిలో జరిగిన షటిల్ టోర్న మెంట్ పోటీలో ప్రథమ బహుమతిని మల్లి, భరత్, రెండో బహుమతిని విజయ్, గోపి, మూడో బహు మతిని రాజేష్, ప్రకాష్ నాలుగోవ బహుమతిని క్రాంతి, అలిపీర , ఐదో బహుమతిని రఫీ,అరుణ్ ఆరో బహుమతి హరి, మురళి గెలిచారు విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వేలూరు శ్రీనివాస్ రెడ్డి టోర్నమెంట్ స్పాన్సర్ కావేటి అంజనప్ప సెటిల్ స్టేడియం ప్రెసిడెంట్ కాజా వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్ సెటిల్ కోచ్ దాసు మెదలగు వారు పాల్గొని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలుజట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 14 జనవరి 2025

# కుర్చివేడు టీడీపీ యూనిట్ ఇన్చార్జ్ శోభన్ బాబును పరామర్శించిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

- త్వరగా కోలుకుని పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించిన చిత్తూరు ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే గురజాలకు ముందుస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ నీలకంఠం నాయుడు , పార్టీ కార్యకర్త శోభన్ బాబు



ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు బ్యూరో

నియోజకవర్గం, చిత్తూరు మండలం, కుర్చివేడు పంచాయతీ, కుర్చీ వేడు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ యూనిట్ ఇన్చార్జ్ శోభన్ బాబు అనారోగ్యంతో గత కొన్ని రోజులుగా ఇంటి వద్దనే ఉంటున్నారు. విషయం తెలుసుకున్న చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కుర్చివేడు పంచాయతీ పర్యటనలో భాగంగా మాజీ వైస్ ఎంపిపి, మాజీ సర్పంచ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ నీలకంఠం నాయుడు ఇంటికి వెళ్ళారు. ఈ సందర్భంగా నీలకంఠం నాయుడు కుమారుడు, టిడిపి కార్యకర్త శోభన్ బాబును పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని తిరిగి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సూచించారు.అలాగే వృద్దాప్యంలో ఉన్న పార్టీ కురువృద్ధుడు నీలకంఠం నాయుడు, ఆయన కోడలు, శోభన్ బాబు సతీమణి బిందు వారి కుటుంబ సభ్యులకు సంబంధించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నీలకంఠం నాయుడు, ఆయన కుమారుడు శోబన్ బాబు తెలుగు దేశం పార్టీకి ఎనలేని సేవలందించారనీ గుర్తు చేసిన ఎమ్మెల్యే,భవిష్యత్తులో కూడా పార్టీ అభివృద్ధి కోసం ఇదే వరవడితో పనిచేయాలని ఆయన సూచిస్తున్నారు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సూచించారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే వారికి తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.ఈ క్రమంలో నీలకంఠం నాయుడు, ఆయన కుమారుడు శోబన్ బాబు, సతీమణి బిందు చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ కు ముందస్తుగా పుట్టిన రోజు శుభాకాంక్షలు.తెలిపారు. చిత్తూరు నియోజకవర్గ ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న గురిజాల జగన్ మోహన్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసా వాచా కర్మణా దేవుడ్ని ప్రార్థిస్తున్నట్లు నీలకంఠం నాయుడు, శోభన్ బాబు, ఆయన సతీమణి బిందు తెలియజేశారు.

## కోడి పందాలు పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను చేపడితే కఠిన చర్యలు తప్పువు



ప్రజాభూమి ప్రతినిధి - కోట

నెల్లూరు జిల్లా కోట మండలం కోట ఎస్సై పవన్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్లో కోట మండల పరిధిలో ఎక్కడైనా ఎవరైనా కోడి పందాలు పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను చేపడితే కఠిన చర్యలు తప్పవని కోట ఎస్సై పవన్ కుమార్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. సంక్రాంతి సందర్భంగా పల్లెలలో కోడి పందాలు నిర్వహించిన పేకాట ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. యువత మద్యం మత్తులో మితిమీరిన వేగంతో వాహనాలను నడిపి ఇతరులకు ఇబ్బంది కలిగించరాదని ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని మైనర్లు వాహనాలు నడపరాదని తెలియజేశారు. మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో ఆహ్లాదకరంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు...

## నార్త్ గిరిజన కాలనీలో ఆర్.వి. ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూరగాయల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - కోట

నెల్లూరు జిల్లా కోట మండలం నార్త్ గిరిజన కాలనీ వాసులకు ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కూరగాయల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ కటారి జయ జయ రావు చేతుల మీదుగా 120 కుటుంబాల వారికి కూరగాయలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జయ జయ రావు మాట్లాడుతూ..ఆర్.వి.రమణయ్య పేదల కోసం అహర్నిశలు కృషి చేసేవారన్నారు. ఆయన పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం మంచిదన్నారు. ఆర్.వి.ఫౌండేషన్ చైర్మన్ ఎంబేటి.వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ..గిరిజన కుటుంబాలకు పోషకాహారం అందించడం ఎంతో ముఖ్యమని భావించి గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగు పడాలనే లక్ష్యంతో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నార్త్ గిరిజన కాలనీలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల నిర్వహిస్తామని తెలిపారు. మీకు ఏ సమస్య వచ్చినా ఆర్.వి.ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జయ జయ రావు, గిరిజన కాలనీ వాసులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా మాజీ మంత్రి చెంగారెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి - నగరి

మాజీ మంత్రి చెంగారెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నగరిలోని గుట్టపై వెలసి ఉన్న సాయి దివ్య మందిరం అతిధి గృహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నింద్ర మండల నాయకులు అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు దొరవేల్ రెడ్డి అభిమానులు వి శేఖర్ రామచంద్రారెడ్డి గిరి తదితరులు ఉన్నారు ఫోటో రైటర్ మాజీమంత్రి చెంగారెడ్డి కి కేక్ తినిపిస్తున్న శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### - విజేతలకు బహుమతులు ప్రధానం

ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తిటౌన్



యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో రాజీవ్ నగర్ కాలనీ నందు భోగి, సంక్రాంతి పండుగను ముందస్తుగా పురస్కరించుకొని రంగవల్లుల పోటీలు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ కాలనీ నందు ఉన్న మహిళలు పెద్ద ఎత్తున ముగ్గులు వేసి వాటిని రంగులతో అలంకరించి పండుగ వాతావరణాన్ని కలుగజేశారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు హేమ్ కుమార్ ఈనాటి కాలంలో గ్రామీణ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితులు పండుగ వాతావరణం కనుమరుగవుతున్న సందర్భంలో మహిళలకు ఈ రకమైన ముగ్గుల పోటీలను నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు మొదటి బహుమతి గా పట్టుచీర రెండవ బహుమతి ఇద్దరు మహిళలకు కుక్కర్ మూడో బహుమతి ఇద్దరు మహిళలకు మెటల్ పాన్ బహుకరించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ సంస్థ ద్వారా జరపడం ఆనందదాయకముని ఒక ప్రత్యేక సంప్రదాయాన్ని భవిష్యత్తులో కొనసాగిస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు అంజయ్య శ్రీనివాసులు చంద్రకాంత్, ప్రదీప్ కుమార్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లావణ్య సురేష్ బాబు, తేజస్వి, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ లలిత, తదితరులు పాల్గొన్నారు.




# వాస్తవాలు దాచి పెట్టి రాజకీయ ఆరోపణలు తగవు

### -తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి కుంచం దయాకర్

ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్న నిర్ణయాలను వక్రీకరించి అసత్య ఆరోపణలు చేయడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కుంచం.దయాకర్ మండిపడ్డారు. మంగళవారం నాడు ఆయన వాకాడులో విలేకరులతో మాట్లాడుతూ..వైసీపీ సీనియర్ నేత కొడవలూరు భక్తవత్సల రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ ఆవేశంతో చేసినవే తప్ప వాస్తవాలకు దూరమని ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ప్రజల పరిపాలనా సౌలభ్యం, వికేంద్రీకరణ, అభివృద్ధి లక్ష్యంగానే తీసుకుంటున్నదని తెలిపారు.

**గూడూరు విభజన ప్రజల కోసమే**

గూడూరు విభజన వల్ల ప్రజలకు నష్టం జరుగుతుందన్న వైసీపీ ఆరోపణలు నిరాధారమన్నారు. గత వైసీపీ పాలనలో జిల్లాల ఏర్పాటు పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం చేశారని దాని వల్ల పరిపాలన గందరగోళంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం పునర్వ్యవస్థీకరణ ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు చేరువయ్యేలా చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల ప్రజలకు సేవలు వేగంగా అందాలన్న ఉద్దేశంతోనే ఈ మార్పులు చేశామని గూడూరు విశిష్టతను తగ్గించాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఎక్కడా లేదన్నారు.

**ఎన్ఆర్ఈజీఎస్ పేరు మార్పు పై అపోహాలు**

ఎన్ఆర్ఈజీఎస్ పేరు మార్పును రాజకీయ రంగు అద్దడం సరికాదన్నారు. పథకం పేరు మారినంత మాత్రాన పేదలకు ఉపాధి దూరమయ్యిందా? అని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకం కొనసాగుతూనే ఉందని పనిదినాలు, వేతనాలు ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర వాటా పెంపుపై భయాలు చూపడం ద్వారా వైసీపీ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని ఆర్థిక క్రమశిక్షణతోనే పథకాలు అమలు అవుతున్నాయని చెప్పారు.

**రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై వైసీపీ ద్వంద్వ వైఖరి**

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో వైసీపీ నేతలు ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారని దయాకర్ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రాలేదని గుర్తు చేశారు. న్యాయపరమైన చిక్కులు, అంతర్రాష్ట్ర సమస్యలను పట్టించుకోకుండా అప్పట్లో రాజకీయ ప్రకటనలు చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాత్రం చట్టబద్ధంగా..రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినకుండా ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తోందన్నారు. వ్యర్థమని ఎక్కడా ప్రభుత్వం చెప్పలేదని ప్రాజెక్టు వినియోగం పై సమగ్ర అధ్యయనం జరుగుతోందని స్పష్టం చేశారు.

**రాజముద్ర పాస్ పుస్తకాలు రైతుల రక్షణ కోసమే**

రీసర్వే పేరుతో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన పాస్ పుస్తకాల్లో భారీగా తప్పులు ఉన్నాయన్నది రైతులే అనుభవిస్తున్న వాస్తవమన్నారు. ఆ తప్పుల వల్ల రైతులు భూములు అమ్ముకోలేక రుణాలు పొందలేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అందుకే కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించి తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇది జగన్ బొమ్మ తొలగింపుకే పరిమితం కాదని భూ హక్కుల భద్రత కోసమే రాజముద్ర పాస్ పుస్తకాలు తీసుకొచ్చామన్నారు. వందల కోట్ల దుర్వినియోగమన్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని కొట్టిపారేశారు. వైసీపీకి ప్రజా సమస్యల పై నైతిక హక్కు లేదు. తమ పాలనలో ఐదేళ్లు ప్రజలను పట్టించుకోని వైసీపీ నేతలు, ఇప్పుడు ప్రజాభిమానం పొందుతున్న కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ప్రజలు ఇప్పటికే ఎవరు అభివృద్ధికి అడ్డుగోడలుగా నిలిచారో..ఎవరు పరిపాలనను సరిదిద్దుతున్నారో స్పష్టంగా తీర్పు ఇచ్చారని కుంచం దయాకర్ స్పష్టం చేశారు...

## బి ఈ పి సి పౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ





ప్రజాభూమిప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంకు చెందిన బిఈపిసి ఫౌండేషన్ వారు సంక్రాంతి సందర్భంగా హై స్కూల్ గిరిజన కాలనీలోని 25 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఈవో పి ఆర్ డి బసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్ధుల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు రియాజ్ ను ఆయన అభినందించారు . ఈ సంస్థ విద్యార్థుల కోసం చేస్తున్న సేవలను ఆయన అభినందించారు అదేవిధంగా పేదవారిని దృష్టిలో ఉంచుకొని ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంత గొప్ప విషయమని స్థానిక యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై సహకారం అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రియాజ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకారం అందించిన దాతలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటేశ్వర్లు , తెలుగుదేశం నాయకులు ఉమర్ ఫరూక్, ఆశా వర్కర్ గోవిందమ్మ బిఈపిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

### - నిర్వహించిన జనసేన పార్టీ నాయకులు

ప్రజాభూమిప్రతినిధి - తొట్టంబేడు

మండల కేంద్రంలోని, పొయ్య పంచాయతి లోని గిరిజన కాలనీ నందు పేట బ్రదర్స్ మిత్రబృందం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు పరిగెత్తు పందాలు, మ్యూజికల్ చైర్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించి, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జనసేన నాయకులు బహుమతులు ఇవ్వడం జరిగింది, గిరిజన కాలనీలో జనసేన నాయకులు నిర్వహించినటువంటి కార్యక్రమాలు పట్ల అక్కడ ఉన్నటువంటి చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ల వరకు అందరూ కూడా ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, గంధం శీను, డాక్టర్ నక్క ప్రసాద్, మహేశ్, మనీ,మహర్షి రెడ్డి, భాను ప్రకాష్, కళ్లిపూడి వెంకటేష్, నవీన్, ముని చంద్ర,చందు, గోపి వీర మహిళ శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.




## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక భారత దేశం

- ప్రకృతిని ఆరాధించే పండుగే సంక్రాంతి
- ఆచార వ్యవహారాలను ఆరాధించే గొప్ప సియం చంద్రబాబు నాయుడు
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ



ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు బ్యూరో

సంస్కృతి, సంప్రదాయాలకు భారత దేశం ప్రతీక అన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. వివిధ సంస్కృతులు, భాషలు, మతాలు, ఆచారాల సమ్మేళనమన్నారు. ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. ఈ సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఏటా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తన కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి పర్వదినాన్ని తన సొంతూరు నారావారి పల్లెలో జరుపుకుంటూ. పండుగ వైశిష్ట్యాన్ని భావితరాలకు తెలియజేస్తున్న స్ఫూర్తి ప్రదాత అని ఆయన కొనియాడారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంగళవారం ఏ.పి. సియం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా, ఐ.టి.శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు, తెలుగు ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలందరికీ మూడు రోజుల సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఈ సంక్రాంతి అందరిలోనూ నూతన వెలుగులు తీసుకొస్తుందనీ ఆయన కాంక్షించారు.మానవునిలో నూతన ఉత్తేజాన్ని నింపేవి పండుగలన్నారు.ఆధ్యాత్మికంగానూ, సంస్కృతి సాంప్రదాయాలను తెలియజెప్పడంలోనూ, అలాగే మనిషి మూలాలు, ఉనికిని ఈ పండులు ప్రతిబింబిస్తాయని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు.

## శ్రీజ మహిళా మిల్క్ డైరీ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



ప్రజాభూమి ప్రతినిధి:యర్రావారిపాలెం.

శ్రీజ మహిళ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ, తిరుపతి ఆధ్వర్యంలో యర్రావారిపాలెం డైరీ పరిధిలోని తెట్టు పల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా మహిళల కోసం ముగ్గుల పోటీలు, స్కూల్ పిల్లల కోసం వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలైన మహిళలకు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారి సహకారంతో శ్రీజ మేనేజర్ భాస్కర్ రెడ్డి, పిఐబి ఎగ్జిక్యూటివ్ కేశవ, సూపర్వైజర్ శివప్రసాద్ శారీలను బహుమతులుగా అందజేశారు. అదేవిధంగా, ఆటల పోటీల్లో గెలుపొందిన స్కూల్ పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు స్కూల్ బ్యాగులను గిఫ్టులుగా అందించారు.కార్యక్రమంలో పాల్గొన్న మహిళ రైతులు మాట్లాడుతూ, తమ గ్రామంలో ఇలాంటి సంక్రాంతి సంబరాలను నిర్వహించినందుకు శ్రీజ సంస్థకు, అలాగే బహుమతులుగా శారీలను అందించిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారతకు మరియు గ్రామీణ సమాజంలో ఐక్యతను పెంపొందించడానికి దోహదపడిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# కూటమి పాలన నిర్ణయాలు చారిత్రిక తప్పిదాలు

## - వైసీపీ సీనియర్ నేత కొడవలూరు.భక్తవత్సల.రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రానున్న తరాలకు చారిత్రిక తప్పిదాలుగా మిగిలిపోతాయని వైసీపీ సీనియర్ నేత, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొడవలూరు. భక్తవత్సల రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం నిర్ణయాల వల్ల ఈ ప్రాంతానికి కలగబోయే నష్టాన్ని పాలకుల దృష్టికి తీసుకెళ్లేందుకు రాజకీయాలకు అతీతంగా ప్రజా కార్యాచరణకు విజ్ఞులందరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. వాకాడులో సోమవారం విలేకరులతో భక్తవత్సల రెడ్డి, జిల్లాల పునర్విభజన పేరుతో గూడూరు డివిజన్‌ను చీల్చి వేయడం ద్వారా సుదీర్ఘ ఘన చరిత్ర కలిగిన గూడూరు తన విశిష్టతను కోల్పోయిందన్నారు. గూడూరు డివిజన్‌లోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు దూరమవ్వడం వల్ల కోట, వాకాడు, చిట్టమూరు మండలాల ప్రజలు మౌలిక సేవలకు దూరం కానున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం దూరమన్న సాకుతో చేసిన ఈ విభజన ప్రజలకు మేలు కంటే నష్టమే ఎక్కువగా మారిందన్నారు. ఈ వ్యవహారంలో జేఏసీ కీలక పాత్ర వహించిందని వారి పాత్ర ప్రజలకు ఎంతవరకు ప్రయోజనకరమో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. గూడూరు నియోజకవర్గ ప్రజలందరూ అన్ని మండలాలతో కలసి ఒకే జిల్లాలో ఉండేలా జేఏసీ మద్దతుతో ప్రజా ఉద్యమానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.



**ఎన్‌ఆర్‌ఈజీఎస్ పేరు మార్పు దురదృష్టకరం**

దేశంలో పేదల వలసలను తగ్గించేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారని ఈ పథకం ద్వారా కోట్లాది పేద కుటుంబాలకు జీవనాధారం లభించిందని ఆయన గుర్తుచేశారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరు ఉన్న పథకాన్ని మార్చడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికే ఈ పథకంలో రాష్ట్రాల పై 10 శాతం వాటా భారం ఉన్న పరిస్థితిలో కొత్త మార్పుల ద్వారా 40 శాతం రాష్ట్ర వాటా విధించడం సాధ్యమేనా? అని ప్రశ్నించారు. ఇది పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రేనని, భవిష్యత్తులో ఎన్‌ఆర్ ఈజీఎస్‌కు చరమగీతం పాడే ప్రయత్న మేనని ఆయన ఆరోపించారు.

**రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వ్యర్థమంటారా?**

78 టీఎంసీల సామర్థ్యంతో సోమశిల, 60 టీఎంసీల సామర్థ్యంతో కండలేరు జలాశయాలకు అనుసంధానమైన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 150 టీఎంసీల నీరు నింపితే వర్షాలు లేకున్నా రెండు సంవత్సరాలకు 50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని భక్తవత్సల రెడ్డి వివరించారు. అలాంటి మహత్తర ప్రాజెక్టును వినియోగించకుండా కోర్టులకు వెళ్లినట్లు తెలంగాణ సీఎం అసెంబ్లీలో చెప్పడం, దానిని సమర్థిస్తూ టీడీపీ నేతలు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ వ్యర్థమని వ్యాఖ్యానించడం అత్యంత బాధాకరమన్నారు. ఇప్పటికే రూ.800 కోట్లకు పైగా పనులు జరిగి ఉండటం గమనార్హమని చెప్పారు.

**రాజముద్ర పాస్ పుస్తకాల్లో డొల్లతనం**

రీసర్వే పేరుతో గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలలో తప్పులు ఉన్న మాట వాస్తవమేనని అదే అంశాన్ని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో రాజకీయ లబ్ధికి వాడుకుందని భక్తవత్సల రెడ్డి ఆరోపించారు. అధికారంలోకి వస్తే తప్పులేని రాజముద్ర పాస్ పుస్తకాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, వందల కోట్ల ప్రజాధనం వెచ్చించి నిర్వహించిన రెవెన్యూ సదస్సుల తర్వాత కూడా పాస్ పుస్తకాలలో జగన్ బొమ్మ తప్ప ఏమీ మారలేదని ఆయన వెల్లడించారు. కేవలం బొమ్మ తొలగింపు కోసం వందల కోట్ల రూపాయలు వృథ చేయడం కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఈ తప్పిదాల వల్ల రైతులు తమ భూములను అమ్ముకోలేక, బ్యాంకు రుణాలు పొందలేక, ఇప్పటికే తీసుకున్న రుణాలు చెల్లించలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. తక్షణమే ఈ లోపాలను సరిదిద్దకపోతే రైతుల ఆగ్రహం ప్రభుత్వం పై ఉప్పొంగుతుందని హెచ్చరించారు...

# ప్రజారోగ్య ప్రాజెక్టు సంజీవని చిత్తూరుకు విస్తరణ

- సీహెచ్‌సీలో డిజి నెర్వ్ సెంటర్‌ను ప్రారంభం
- నీవా బ్రాంచ్ కెనాల్ పనులకు సీఎం శంకుస్థాపన
- నారావారిపల్లెలో స్కిల్ బిల్డింగ్ సెంటర్ సహా వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం
- సంక్రాంతి పండుగ వేళ స్వగ్రామం, తిరుపతిలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు







ప్రజాభూమిబ్యూరో - తిరుపతి (నారావారిపల్లె)

ప్రజారోగ్య ప్రాజెక్టు సంజీవనిని చిత్తూరు జిల్లాకు విస్తరిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిజినెర్వ్ సెంటర్ సేవల్ని ప్రారంభించారు. గత ఏడాది కుప్పంలో పైలట్ గా ప్రారంభించిన డిజి నెర్వ్ సెంటర్ డిజిటల్ హెల్త్ రికార్డుల సేవల్ని చిత్తూరు జిల్లాకు కూడా విస్తరించారు. తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు నారావారిపల్లెలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సంజీవని ప్రాజెక్టును విస్తరించేలా డిజినెర్వ్ సెంటర్ సేవల్ని ప్రారంభించారు. సంక్రాంతి పండుగ వేడుకల కోసం కుటుంబ సభ్యులతో సహా నారావారిపల్లెకు వెళ్లిన సీఎం ఇవాళ స్వగ్రామం సహా తిరుపతిలలో వేర్వేరు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నారావారిపల్లెలో రూ.4.27 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సెమీ ఇండోర్ సబ్ స్టేషన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే స్వగ్రామంలో యువత నైపుణ్యాలు పెంచేలారూ.1.4 కోట్ల తో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. దీంతో పాటు రూ.77 లక్షలతో ఎ.రంగంపేట - భీమవరం రోడ్డు నుంచి శేషాచల లింగేశ్వర స్వామి ఆలయం వరకూ నిర్మించిన నూతన రహదారిని కూడా సీఎం ప్రారంభించారు. 30 పడకల నుంచి 50 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభమైంది. తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో రూ.45 లక్షలతో నిర్మించిన పేషెంట్ అటెండెంట్ అమినిటీస్ కాంప్లెక్సును ముఖ్యమంత్రి ప్రారంభించారు. శ్రీవేంకటేశ్వరా యూనివర్సిటీ లో రూ.7.5 కోట్లతో నిర్మించిన యూత్ హాస్టల్, రూ.5 కోట్లతో నిర్మించిన మహిళా హాస్టల్ ను సీఎం ప్రారంభోత్సవం చేశారు.

**నీటి తరలింపు ప్రాజెక్టుకు సీఎం శంకుస్థాపన :** నారావారిపల్లె సమీపంలో రూ.126 కోట్లతో నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణి డ్యామ్ కు, మూలపల్లి చెరువు సహా మరో 4 చెరువులకు నీటిని తరలించే పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న పశువుల వసతి నిర్మాణానికి కూడా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎస్వీ యూనివర్సిటీలో పరిశోధన ఆవిష్కరణలకు ఊతం ఇచ్చేలా రూ.6 కోట్లతో కేంద్రీకృత పరిశోధనా ల్యాబ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.5.03 కోట్లతో అకడెమిక్ బిల్డింగ్ 2వ అంతస్తు నిర్మాణానికి, రూ.2.91 కోట్లతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సహా ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.



# నారావారిపల్లెలో కోలాహలంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభం

- సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న నారా చంద్రబాబు కుటుంబ సభ్యులు
- ప్రారంభమైన క్రీడలను ఆసక్తిగా తిలకించిన ముఖ్యమంత్రి



ప్రజాభూమిబ్యూరో - తిరుపతి (నారావారిపల్లి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. సీఎం చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి భువనేశ్వరి, మంత్రి లోకేష్, బ్రాహ్మణి పాల్గొన్నారు. సంబరాల్లో భాగంగా గ్రామంలోని చిన్నారులకు మ్యూజికల్ చైర్స్, బ్యాలెన్స్ వాకింగ్, గన్నీ బ్యాగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, కాక్ ఫైట్, త్రీలెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్ వంటి పలు క్రీడలను నిర్వహించారు. వీటన్నింటినీ సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించి సంతోషంగా గడిపారు. క్రీడల్లో చంద్రబాబు, బాలకృష్ణల మనవళ్లు కూడా పాల్గొన్నారు. అనంతరం ఆటల్లో విజేతలైనవారికి బహుమతులు అందజేశారు. చిన్నారులందరితో ఫోటోలు దిగి ఆప్యాయంగా సీఎం చంద్రబాబు ముచ్చటించారు. దాదాపు రెండు గంటల సేపు గ్రామస్తులు, చిన్నారులతో సీఎం చంద్రబాబు గడిపారు. మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి వారికి బహుమానాలు అందించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి అర్జీలను అందుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు క్రీడా పోటీలు

ప్రజాభూమిప్రతినిధి - నగరి

స్థానిక సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో నగరి సహాయ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగులకు మంగళవారం క్రీడా పోటీలు నిర్వహించారు. ఇండోర్ గేమ్స్, క్రికెట్, జావెలిన్ త్రో, షాట్పుట్, కేరమ్స్, చదరంగం వంటి వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఉద్యోగుల మధ్య పరస్పర ఐక్యత, స్నేహ భావం, శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తి పెరుగుతుందని ముఖ్యఅతిధిగా పాల్గొన్న నగరి సహాయ సాంఘిక సంక్షేమాధికారి డి. శ్రీనివాసులు తెలిపారు. పోటీలలో పాల్గొన్నవారు తమ ప్రతిభను ప్రదర్శించడంతో పాటు క్రీడల్లో ఆరోగ్యకరమైన పోటీ భావాన్ని చాటుకున్నారన్నారు. జ్యూరిడిక్షన్ స్థాయిలో గెలుపొందిన జట్లు చిత్తూరులో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడే తదుపరి స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. హాజరైన ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భోగి శుభాకాంక్షలు

ప్రజాభూమిబ్యూరో - తిరుపతి (నారావారిపల్లె)

సంక్రాంతి ముగ్గులతో అలరారుతున్న తెలుగు లోగిళ్లలో భోగి పండుగ జరుపుకుంటున్న తెలుగు ప్రజలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు తెలిపారు. దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను అని తెలియజేశారు. ఆశావహ దృక్పథంతో సాగే మీ ఆలోచనలు సాకారం కావాలని అందుకు మీకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను అని మీ జీవితం భోగభాగ్యాలతో తులతూగాలని కోరుకుంటూ,హొమరొక్కమారు అందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను అని తెలిపారు.



## చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### - యర్రావారిపాలెం ఎస్సై విశ్వనాథ్ లోకేష్ హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి:యర్రావారిపాలెం.



మండలంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని యర్రావారిపాలెం ఎస్ఐ లోకేష్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ప్రజలందరూ భోగి, సంక్రాంతి పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. చట్ట విరుద్ధమైన కోడిపందాలు, పేకాట, జూద క్రీడలను ప్రోత్సహించిన, నిర్వహించిన నిర్వహణలో పాల్గొన్న అక్కడ చూడడానికి హాజరైనవారిపైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడి పందాలు పేకాట నిర్వహణకు సహకరిస్తున్నవ్యక్తులపైన కూడా కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు చట్ట విరుద్ధమైన అసాంఘిక కార్యకలాపాలకు, దూరంగా ఉండాలని, పోలీసులకు సహకరించాలని కోరారు.

## కోట ఎంఈఓ కార్యాలయంలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



ప్రజాభూమి ప్రతినిధి - కోట

నెల్లూరు జిల్లా కోట మండలం కోటలోని ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ దారా.మస్తానయ్య ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యాలయ ఆవరణంలో ఇలా ఉద్యోగులు రంగు రంగుల ముగ్గులను వేసి ఆకర్షింప చేశారు. అనంతరం కార్యాలయ సిబ్బంది అందరూ కలిసి భోగి మంటను వేసి ఒకరికి ఒకరు భోగి మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ దారా మస్తానయ్య మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కార్యాలయంలో తమ సిబ్బంది అందరూ కలిసి భోగి మరియు సంక్రాంతి ముందస్తు వేడుకలను జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కోట మండల ప్రజలందరికీ ఎంఈఓ దారా.మస్తానయ్య సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ - 1, ఎంఈఓ - 2, సి.ఆర్.పి లు, ఐ.ఈ.ఆర్.టి లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు...

## నార్త్ గిరిజన కాలనీలో పైప్ లైన్ లీక్

### ఇబ్బందుల్లో అంగన్వాడి చిన్నారులు




ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం నార్త్ గిరిజన కాలనిలోని అంగనవాడి కేంద్రం ముందు పంచాయతీ పైప్ లైన్ లీకు కారణంగా అంగన్వాడి ప్రాంగణం రోడ్డు మార్గం మొత్తం బురదమయంగా మారింది. అంగన్వాడి కేంద్రానికి వెళ్లే చిన్నారులు వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి పైప్ లైన్ లీకేజీ కి మరమ్మతులు చేసి సమస్యకు పరిష్కారం చూపాలని నార్త్ గిరిజన కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు...

## గూడూరు సబ్ డివిజన్ ప్రజలకు భోగి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

### -డిఎస్పీ గీతా కుమారి

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్



నెల్లూరు జిల్లా గూడూరు సబ్ డివిజన్ ప్రజలకు భోగి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కోడూరు బీఎస్పీ గీత కుమారి. పండుగల సందర్భంగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి అని గూడూరు డిఎస్పి గీత కుమారి అన్నారు. చిన్నారులు గాలిపటాలు ఎగుర వేసేటప్పుడు పైన కరెంటు వైర్లు చూసుకొని ఎగురవేయాలి పక్కన పెద్దలు తప్పనిసరిగా ఉండండి అని అన్నారు. పండుగకు సొంత గ్రామాలకు వెళ్లేటప్పుడు ఇంటిలో విలువైన ఆభరణాలు ఉంచవద్దు ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు సమీపంలోని పోలీసులకు సమాచారం ఇవ్వండి దొంగతనం జరగకుండా ఇంటి పై నిఘా ఉంచుతాము అని అన్నారు. భోగి మంటలకు ఆకతాయిలు ఎవరైనా ఇతర ఆస్తులను ధ్వంసం చేసి భోగిమంటలు వేస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాము. తెల్లవారు జామున మహిళల ముగ్గు వేసేటప్పుడు అప్రమత్తంగా ఉండండి. కోడి పందాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము అందరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని డిఎస్పీ గీతా కుమారి ద్విచక్ర వాహనాలు మరియు ఆటోలో పరిమితికి మించి ఎక్కువ మందితో ప్రయాణం చేయవద్దు హెల్మెట్ తప్పనిసరిగా ధరించండి అని అన్నారు...

# తిరుమలలో లగేజీ కౌంటర్ తరహాలో పాద రక్షల కౌంటర్లు

- పాద రక్షలు నిర్వహణకు క్యూఆర్ కోడ్ ఆధారిత ఆధునిక వ్యవస్థ
- టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

తిరుమలలో లగేజీ కౌంటర్ల తరహాలోక్యూఆర్ ఆధారిత పాద రక్షల నిర్వహణ కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు. తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రం వద్ద మంగళవారం ఉదయం ఆయన నూతనంగా ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత పాద రక్షలు కౌంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ తిరుమల కొండపై భక్తులు ఎదుర్కొంటున్న పాద రక్షల నిర్వహణ సమస్యకు శాశ్వత పరిష్కారంగా టీటీడీ క్యూఅర్ కోడ్ ఆధారిత ఆధునిక పాద రక్షల నిర్వహణ వ్యవస్థను విజయవంతంగా అమలు చేస్తోందని వెల్లడించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్--2 వద్ద పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఈ విధానం అద్భుత ఫలితాలు ఇవ్వడంతో, తిరుమలలోని పలు ప్రాంతాల్లో ఎనిమిది కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ విధానంలో భక్తులు తమ పాద రక్షలను కౌంటర్ వద్ద అప్పగించగానే వారికి క్యూఅర్ కోడ్‌తో కూడిన స్లిప్ ఇస్తారని, ఆ స్లిప్‌లో పాద రక్షల సంఖ్య, సైజు, ర్యాక్ నంబర్, బాక్స్ నంబర్, నిల్వ చేసిన స్థానం వంటి పూర్తి వివరాలు ఉంటాయని తెలిపారు. భక్తులు తిరిగి వచ్చి ఆ స్లిప్‌ను స్కాన్ చేయగానే పాద రక్షలు ఉన్న ఖచ్చితమైన స్థానం డిస్‌ప్లే అవుతుందని, తద్వారా అతి తక్కువ సమయంలోనే భక్తులకు పాద రక్షలు తిరిగి అందజేయడం జరుగుతోందని అదనపు ఈవో తెలిపారు. ఈ వ్యవస్థ అమలుతో ఇప్పుడు దాదాపు 99 శాతం భక్తులు తమ పాద రక్షలను తిరిగి పొందుతున్నారని, గతంలో గుట్టలుగా పడిపోవడం వల్ల సుమారు 70--80 శాతం మంది భక్తులు పాద రక్షలు వదిలేసి వెళ్లే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ సమస్య పూర్తిగా తొలగిపోయిందన్నారు. ఈ వినూత్న ప్రాజెక్టును కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ తమ సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా పూర్తి స్థాయిలో అమలు చేస్తోందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యం, తిరుమల స్వచ్ఛత దృష్ట్యా ఇది దేశంలోనే ఆలయ పరిపాలనలో ఒక అత్యుత్తమ వ్యవస్థగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులు తమ పాద రక్షలను ఎక్కడ పడితే అక్కడ వదలకుండా, నిర్దేశిత కౌంటర్లలోనే డిపాజిట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా తిరుమల పరిశుభ్రత మరింత మెరుగుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.సత్య నారాయణ, ఇతర టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.20 లక్షలు విరాళం



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

టీటీడీ మాజీ సీవీఎస్వో దామోదర్ తన కుటుంబ సభ్యులైన ఈ.కృష్ణకాంత్, యస్.అజయ్ చౌదరిల పేర్ల మీదుగా శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు మంగళవారం చెరో రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు ఆయన తన కుటుంబ సభ్యులతో కలసి తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

# టిటిడి ఛైర్మన్, ఈవో సంక్రాంతి శుభాకాంక్షలు



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీఆర్ నాయుడు, కార్యనిర్వహణాధికారి అనిల్‌కుమార్ సింఘాల్ శ్రీవారి భక్తులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామాల్లో రైతన్నలు కనుమ పండుగ నాడు గోపూజ చేసి గోసంరక్షణకు పాటుపడాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఆ దేవదేవుడైన శ్రీవేంకటేశ్వరస్వామివారి కటాక్షాలతో ఈ పర్వదినాన్ని భక్తులందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు.

# ముందస్తు సంక్రాంతి సంబరాలతో సందడిగా అక్షర జూనియర్ కళాశాల

## - ముగ్గుల పోటీలు, జానపద పాటలు, ఉట్టి కొట్టడం, భోగి మంటలతో పండుగ వాతావరణం

ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు:

నాగలాపురం మండలం లోని అక్షర జూనియర్ కళాశాల లో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ముగ్గుల పోటీలు, జానపద పాటలు, ఉట్టి కొట్టడం, భోగి మంటలు వంటి సంప్రదాయ కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి. కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ ప్రేమకుమార్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మూడు రోజులపాటు భోగి, సంక్రాంతి, కనుమగా సంప్రదాయబద్ధంగా జరుపుకునే మహత్తర పండుగ అని తెలిపారు. భోగి భాగ్యాలతో, కొత్త పంటల ఆనందంతో, కనుమ రోజున పశువులను అలంకరించి గ్రామాల్లో జరుపుకునే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఐక్యతతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఉదయ్ కుమార్‌తో పాటు అధ్యాపకులు డిల్లీ, లావణ్య, శ్రీను, కార్తీక్, అరుణాచలం, జననీ, వెన్నెల, స్రవంతి, భూమిక తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై సంక్రాంతి సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# కోడి పందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## - చిట్టమూరు ఎస్సై కే నాగరాజు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండల పరిధిలో ఎక్కడైనా ఎవరైనా కోడి పందాలు పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను చేపడితే కఠిన చర్యలు తప్పవని చిట్టమూరు ఎస్సై కె నాగరాజు హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా పల్లెలలో కోడిపందాలు నిర్వహించిన, పేకాట ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగరాజు తెలిపారు. యువత మద్యం మత్తులో మితిమీరిన వేగంతో వాహనాలను నడిపి ఇతరులకు ఇబ్బంది కలిగించరాదని, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని,మైనర్లు వాహనాలు నడపరాదని తెలియజేశారు.మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో ఆహ్లాదకరంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు

# మండల ప్రజలకు భోగి సంక్రాంతి శుభాకాంక్షలు

## -జల్లికట్టు నిర్వహణకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి

## -పేకాట కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## -ఎస్సై భక్తవత్సలం



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం

రామచంద్రపురం మండలంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని రామచంద్రపురం ఎస్ఐ భక్తవత్సలం హెచ్చరించారు. జల్లికట్టుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ప్రజలందరూ భోగి,సంక్రాంతి పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. చట్ట విరుద్ధమైన కోడిపందాలు, పేకాట, జూద క్రీడలను ప్రోత్సహించిన, నిర్వహించిన నిర్వహణలో పాల్గొన్న అక్కడ చూడడానికి హాజరైనవారిపైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడి పందాలు పేకాట నిర్వహణకు సహకరిస్తున్న వ్యక్తులపైన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు చట్ట విరుద్ధమైన అసాంఘిక కార్యకలాపాలకు, దూరంగా ఉండాలని, పోలీసులకు సహకరించాలని కోరారు.

# రాయలసీమ ప్రాజెక్టుల విధ్వంసకారుడు జగన్ రెడ్డి

## - కండలేరు వద్ద కూటమి నేతల నిరసన



ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేట

రాయలసీమ ప్రయోజనాలను తాకట్టు పెట్టి, సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన నిజమైన ద్రోహి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ మండిపడ్డారు. మంగళవారం కండలేరు జలాశయం వద్ద ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ , తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కూటమి ఎమ్మెల్యేలతో కలిసి ఆమె నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ ముఖ్యమైన అంశాలను వెల్లడించారు

**వైఎస్సార్సీపీ పొలిటికల్ డ్రామాలు – దిష్టి తీత**

ప్రస్తుతం నిండుకుండలా ఉన్న కండలేరు జలాశయం వద్ద వైఎస్సార్సీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను ఎండగడుతూ, జలాశయానికి గుమ్మడికాయతో దిష్టి తీయడం జరిగింది. అభివృద్ధిని అడ్డుకునే శక్తుల నుండి ప్రాజెక్టులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.

**గణాంకాలతో సహా జగన్ రెడ్డి వైఫల్యాలు** : గత ఐదేళ్లలో రాయలసీమకు జరిగిన అన్యాయాన్ని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రెజెంటేషన్ ద్వారా వివరించారని, జగన్ పాలనలో సీమ ప్రాజెక్టులు కుంటుపడ్డాయని ధ్వజమెత్తారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రూ. 12,441 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ కేవలం రూ. 2,011 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రాయలసీమను వంచించింది. రాయలసీమకు చెందిన 102 సాగునీటి ప్రాజెక్టులను ప్రీక్లోజ్ చేసి జగన్ రెడ్డి తన విధ్వంసక పాలనను చాటుకున్నారు.

**జలదాత చంద్రబాబు నాయుడు** : పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాను ఆదుకుని, శ్రీశైలం నుండి 120 టీఎంసీల నీటిని రాయలసీమకు మళ్లించిన ఘనత చంద్రబాబుదే అని కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే రూ. 3,870 కోట్లతో హంద్రీ-నీవా నీటిని కుప్పం దాకా తీసుకువచ్చామని గుర్తు చేశారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే



పరామర్శించని జగన్ రెడ్డి, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులపై ఎన్జీటీ స్టే విధిస్తే నాలుగేళ్ల పాటు కౌంటర్ అఫిడవిట్ కూడా వేయకుండా కాలయాపన చేశారని విమర్శించారు. రాయలసీమలో 80 శాతం ప్రాజెక్టులు ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు హయాంలోనే నిర్మించబడ్డాయని, రాయలసీమ నిజమైన జలదాతలు వారేనని ఎమ్మెల్యే విజయశ్రీ స్పష్టం చేశారు. వైసీపీ నేతల తప్పుడు మాటలను ప్రజలు ఇక నమ్మబోరని ఆమె హెచ్చరించారు.

# సీఎం నారా చంద్రబాబు నాయుడు కి కూరపాటి శంకర్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు



ప్రజాభూమిప్రతినిధి – సత్యవేడు

నారావారిపల్లె కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సత్యవేడు నియోజకవర్గం టిడిపి పార్టీ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతిని పురస్కరించుకొని మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారి పల్లెకు కు చేరుకన్నారు. ఈ క్రమంలో నారావారి పల్లె హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలుసుకొని స్వాగతం పలికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూరపాటి శంకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకొని బోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సత్యవేడు నియోజకవర్గం టిడిపి పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని మీ పై పూర్తి విశ్వాసం , నమ్మకం ఉందంటూ సీఎం నా భుజం అట్టి ప్రోత్సహించారు.

# మల్లం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

- జానపద పాటలు, ఉట్టి కొట్టడం, భోగి మంటలతో పండుగ వాతావరణం
- ఆలయ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి
- ముఖ్య అతిథిగా మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలం లోని మల్లం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఆలయ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు, జానపద పాటలు, ఉట్టి కొట్టడం, భోగి మంటలు వంటి సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషోర్ నాయుడు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మూడు రోజులపాటు భోగి, సంక్రాంతి, కనుమగా సంప్రదాయబద్ధంగా జరుపుకునే మహత్తర పండుగ అని తెలిపారు. భోగి భాగ్యాలతో, కొత్త పంటల ఆనందంతో, కనుమ రోజున పశువులను అలంకరించి గ్రామాల్లో జరుపుకునే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఐక్యతతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సంతూర్ సంబరాలు అనే ప్రోగ్రాంతో ముగ్గులు పోటీలను నిర్వహించారు గెలుపొందిన వారికి సంతూర్ సోప్ మేనేజ్మెంట్ వారిచే గిఫ్టను అందించడం జరిగింది. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గుండుబోయిన కస్తూరయ్య, భాను శర్మ,మనోజ్ రెడ్డి కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి కళతప్పింది

## రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నీరుగారుస్తున్నారు

## -మాజీ మంత్రి ఆర్కే రోజా



ప్రజాభూమిప్రతినిధి – నగరి

రాష్టంలో రైతులకు దిక్కుతెలియని పరిస్థితి ఉందన్నారు. సాగు వ్యయం పెరిగి పంట ఆదాయం తగ్గింది. సాగు నుంచి పంట కోత వరకూ అప్పులు చేసుకుని తిప్పలు పడుతున్నారని సంక్రాంతి కళతప్పి కనిపిస్తోందని మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. మంగళవారం తన నివాస కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి పార్టీశ్రేణుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. అందరికీ పార్టీ క్యాలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుకు ప్రధాన పండుగైన సంక్రాంతిని జరుపుకోవడానికి ఖర్చులకు లేక రైతే భయపడే పరిస్థితి నెలకొందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని కూడా చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. జగనన్న 80 శాతం పూర్తి చేసిన పనులను అటకెక్కించేసిందన్నారు. కరువు ప్రాంతాలకు శాశ్వత నీటిపరిష్కారానికి చేపట్టిన పనులకు గండికొట్టిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలోనే చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపేసామని తెలపడమే ఇందుకు సాక్ష్యమన్నారు. చప్పుడు లేకుండా చంద్రబాబు రాయలసీమ ప్రజల గొంతుకోసేస్తున్నారన్నారు. పాలక ప్రభుత్వ వైపల్యాలతో రాష్ట్రం ఎంత నష్టపోతోందో, ప్రజలకు ఎంత అన్యాయం జరుగుతోందో ప్రజలకు విడమరచి చెప్పాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని దిశానిర్దేశం చేశారు. రాయలసీమను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ చైర్మన్ హరి, నగరి, పుత్తూరు ఎంపీపీలు భార్గవి, మునివేలు, నియోజకవర్గ స్థాయిలో ప్రజాప్రతినిధులు, పార్టీ కమిటీ నేతలు, అనుబంధ కమిటీ నేతలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మాజీమంత్రికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

ప్రజాభూమిప్రతినిధి – నగరి

మాజీ మంత్రి రెడ్డివారి చెంగారెడ్డి జన్మదినవేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే గాలిభానుప్రకాష్ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం నగరి పట్టణం రాజీవ్‌నగర్ గుట్టపై గల శ్రీసాయి దివ్యదామంకు చేరుకున్న ఆయన మాజీ మంత్రిని దుస్సాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు పాల్గొన్నారు



రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలో నేటి నుండి 18 వ తేదీ వరకు

# ఎటువంటి జంతు హింస జూద కార్యక్రమాల నిర్వహించిన కఠిన చర్యలు

## కాకినాడ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్

ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలను ఖచ్చితంగా నిషేధించాలన్న గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా, సమర్థవంతమైన సమన్వయం, పర్యవేక్షణ మరియు సత్వర ప్రతిస్పందనను నిర్ధారించడానికి జనవరి 13 వ తేది నుండి 18 వ తేది వరకు కలెక్టరేట్, కాకినాడలో జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ (0884 - 2356801) ను ఏర్పాటు చేస్తూ ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ సమాచారం మరియు ఫిర్యాదులను స్వీకరించడం, ఉమ్మడి తనిఖీ బృందాలు మరియు క్షేత్ర అధికారులతో సమన్వయం చేసుకోవడం మరియు సంబంధిత విభాగాలు తక్షణ చర్య తీసుకునేలా చూసుకోవడం వంటి బాధ్యతలను కలిగి ఉంటుందన్నారు. కంట్రోల్ రూమ్‌ను రెవెన్యూ, పోలీసు మరియు పశుసంవర్ధక శాఖల అధికారులు మరియు సిబ్బంది కోడి పందాల నిర్వహణకు సంబంధించిన సమాచారం, ఫిర్యాదులు మరియు ఇన్‌పుట్‌లను స్వీకరించి అటువంటి సమాచారాన్ని సంబంధిత తహశీల్దార్లు, స్టేషన్ హౌస్ అధికారులు, జాయింట్ ఇన్స్పెక్షన్ బృందాలు మరియు డిపార్ట్‌మెంటల్ అధికారులకు సత్వర చర్య కోసం వెంటనే తెలియజేయాలన్నారు.



క్షేత్రస్థాయి అధికారులు తీసు కున్న ప్రతిస్పందన మరియు చర్యలను పర్యవేక్షిస్తు, తదుపరి చర్యలను తీసుకోవాలన్నారు.
ఫిర్యాదు/సమాచార రిజిస్టర్, తీసుకున్న చర్య రిజిస్టర్ మరియు సమన్వయ లాగ్‌ను నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రోజువారీ ఏకీకృత నివేదికను జిల్లా కలెక్టర్ వారికి కు సమర్పించాలని ఆదేశించారు.కాకినాడ జిల్లా పోలీసు సూపరింటెండెంట్,జాయింట్ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ, కాకినాడ జిల్లా; రెవెన్యూ డివిజనల్ అధికారులు; తహశీల్దార్లు మరియు స్టేషన్ హౌస్ అధికారులు కంట్రోల్ రూమ్‌తో సజావుగా సమన్వయం చేసుకుని, కంట్రోల్ రూమ్ ద్వారా అందే సమాచారం/ఫిర్యాదులను సత్వరమే పాటించేలా చూడాలన్నారు.కంట్రోల్ రూమ్ నుండి అందిన సమాచారానికి ప్రతిస్పందించచడంలో లేదా క్షేత్రస్థాయి మద్దతును అందించడంలో ఏదైనా లోపం, ఆలస్యం లేదా నిర్లక్ష్యం జరిగితే దానిని తీవ్రంగా పరిగణించి, నిబంధనల ప్రకారం క్రమ శిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## కూనవరంలో స్వచ్ఛతే సేవ పరిసరాలు శుభ్రత

సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం కూనవరంలో సర్పంచ్ వాకుపల్లి ఈశ్వరి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దండి అనే నినాదంతో గతంలో పంట కాలువ ద్వారా తీసిన పూడికను ప్రక్కనే ఉన్న రోడ్డు మీద వేయడం వల్ల ప్రయాణికులకు అనేక ఇబ్బందులు జరుగుతున్న సందర్భంలో కూనవరంలో గత కొద్ది రోజుల నుంచి స్వచ్ఛభారత్ లో భాగంగా కూనవరంలో స్మశాన వాటికను కూడా పరిశు భ్రంగా తీర్చిదిద్దారని స్థానిక ప్రజలు సర్పంచ్ ను అభినందించారు.

## కార్మికుల సొమ్ము రాజకీయ ప్రచారానికి వాడటం సిగ్గుచేటు సిఐటియు

- కూటమి ఎన్నికల హామీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్
- తక్షణం పెండింగ్ క్లైముల పరిహారాలను కార్మికుల చెల్లించాలని నినాదాలు
- సిసిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్




ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ ప్రభుత్వ ప్రచారానికి భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులు 20 కోట్లు వాడాలని చేసిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు, సిఐటియు అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి మాట్లాడుతూ కూటమి పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రచారానికి కార్మికుల దాచుకున్న సంక్షేమ బోర్డు నిధులు 20 కోట్లు వాడాలని నిర్ణయం చేయడం సిగ్గుచేటన్నారు. తక్షణం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీ మేరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు తక్షణం పునరుద్ధరించాలని లేనిపక్షంలో కూటమి బలపరిచిన పంచాయతీ అభ్యర్థులను ఓడించి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. విగ్రహాల కోసం వెల కోట్లు ఖర్చు చేసేబదులు, 7 ఏళ్ల నుండి ప్రమాదాలలో, అనారోగ్యంతో మరణించిన భవన కార్మికుల కుటుంబాలకు పరిహారాలు చెల్లిస్తే రోడ్డున పడ్డ కుటుంబాలకు ఊరట లభిస్తుందన్నారు. ఒక్క రూపాయి ప్రభుత్వ ఖాజానపై భారం లేకుండా సంక్షేమ బోర్డు నిర్వహించే అవకాశం ఉన్నకుడా అమలు చేయడానికి కూటమి ప్రభుత్వానికి వచ్చిన అడ్డంకి ఏమిటని ప్రశ్నించారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఓరుగంటి నందీశ్వరుడు, జిల్లా గౌరవ అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబి, సలహాదారు కరణం విశ్వనాధం, కుంచె చిన్న, లోవబాబు, సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు పలివేల వీరబాబు, మెడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## గెద్దనపల్లిలో వైభవంగా సంక్రాంతి సంబరాలు.

హాజరైన కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ



ప్రజాభూమి ప్రతినిధి-కాట్రేనికోన

అంబేద్కర్ కోనసీమ జిల్లా గెద్దనపల్లి గ్రామంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు యాళ్ల దొరబాబు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు దూరి రాజేష్ తదితర బీజేపీ ముఖ్య నేతలు మంత్రిని మర్యాదపూర్వకంగా కలసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు గ్రామంలో నిర్వహించిన సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన సంక్రాంతి పండుగను పల్లెటూరి వాతావరణంలో జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. కోనసీమ సంప్రదాయ పద్ధతుల్లో మంత్రికి ఘన స్వాగతం లభించగా, ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రవీణ్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డొక్కా సీతమ్మ నేషనల్ అవార్డు గ్రహీత ఆంధ్ర సేవారత్నం కరాటం ప్రవీణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, పలువురికి పండ్లు నూతన వస్త్రాలు నగదు సదుపాయం అందించారు. అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి ప్రవీణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కళాశాల కరస్పాండెంట్ కే నరసింహారావు ప్రిన్సిపల్, కే మనోహర్ సర్పంచులు పెనుమాల సునీత, ఏడుకొండలు, గంగుమళ్ల యేసు బాబు, ఎంపిటిసి మోటూరి కనకదుర్గ, వెంకటేశ్వరరావు ,హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయుడు శ్రీరామచంద్రమూర్తి, సైన్ చక్రవర్తి సివి సర్వేశ్వర రావు శర్మ, హైకోర్టు న్యాయవాది ఎం రామకృష్ణారావు, విశ్రాంత ఎంఈఓ జె రాజేంద్ర ,మాజీ సర్పంచ్ కారాటం సూర్య భాస్కర రావు ,సొసైటీ డైరెక్టర్ కొలిశెట్టి జేయడు, ప్రకాష్ జి ధర్మరాజు, సాలాది కృష్ణ కరాటం శేషు, కార్యదర్శి గణపతి వరప్రసాద్, సంసోన్ సచివాలయ సిబ్బంది ప్రవీణ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేటి కవులంతా అద్దేపల్లి వారసులే.

### అద్దేపల్లి 10వ వర్ధంతి సభలో వక్తలు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



నేటి కవులరచనా శైలిపై అద్దేపల్లి ప్రభావం అధికంగా ఉంటుందని గోదావరికవి డాక్టర్ ర్యాలి శ్రీనివాసు అన్నారు . అభ్యుదయ కవి అద్దేపల్లి రామ్మోహన రావు 10వ వర్ధంతి సభ సాహితీ గోదావరి సంస్థ ఆధ్వర్యంలో రామచంద్రపురం సాయిబాబా ఆలయంలోని సభా మందిరంలో నిర్వహించారు. సభకు గోదావరి కవి అధ్యక్షత వహించి ప్రసంగించారు. కవులంతా అద్దేపల్లి వారసులేని ఆయన ఈ సందర్భంగా అన్నారు. సభకు ముఖ్య అతిథిగా అమెరికాలో సాఫ్ట్వేర్ కంపెనీ నడుపుతున్న నల్లం చంద్రశేఖర్ పాల్గొని భాషా సాహిత్యాలకు సాహితీ గోదావరి సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రముఖ వక్త కవి ఆర్ వి వి రాజా మాట్లాడుతూ అద్దేపల్లి రచన వైభవం అసామాన్య మైనదని అన్నారు. అనంతరం కవులు అభ్యుదయ కవితలు చదివి వినిపించారు. కవులను జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గం సభ్యులు, ఉపాధ్యాయులు గరగ ఈశ్వర రావు శాలువ ప్రశంసా పత్రము, బహుమతులు ఇచ్చి సత్కరించారు. ఈ వర్ధంతి సభలో



కవులు గరగ రామకృష్ణ డా. శ్రీపాద సీతామహాలక్ష్మి పేరుమాంబ ,గరిమెళ్ళ శ్రీలక్ష్మి, చింతాడ రాంబాబు ,మల్లాడి శ్రీనివాస్, కల్లూరి రాజు, బంధకవి శ్రీనివాస రామారావ్ ఆర్ వి రాజా, డాక్టర్ ర్యాలి శ్రీనివాసు ,కవితలు చదివి వినిపించారు.

## ఇన్-స్పేస్ ట్రైనింగ్‌కు హాజరైన డా.శీలం రాజ్యలక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరానికి చెందిన ఫిజిక్స్ విభాగాధిపతి డా. శీలం రాజ్యలక్ష్మి భారత ప్రభుత్వ అంతరిక్ష శాఖకు చెందిన ఇన్-స్పేస్ (ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ అథరిజషన్ సెంటర్) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక తక్కువకాల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఇన్ స్పేస్ నిర్వహించిన "ఫౌండేషన్ ఆఫ్ మిషన్ డిజైన్ అండ్ ఏవియానిక్స్ డెవలప్మెంట్ ఫర్ లాంచ్ వెహికలు అనే శిక్షణా కోర్సు 2026 జనవరి 4 నుండి 9 వరకు బెంగళూరులోని ఇస్రో గెస్ట్



హౌస్, దేవనహళ్లిలో జరిగింది. ఈ కోర్సు ద్వారా లాంచ్ వెహికల్ డిజైన్, మిషన్ ప్లానింగ్, అవియానిక్స్ అభివృద్ధి, గైడెన్స్-నావిగేషన్-కంట్రోల్ (జిఎన్‌సి), టెలిమెట్రీ, ట్రాకింగ్ కమాండ్ వ్యవస్థలపై విస్తృత అవగాహన కల్పించారని రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఇన్-స్పేస్ డైరెక్టర్ (ప్రమోషన్) డా. వినోద్ కుమార్ డా. శీలం రాజ్యలక్ష్మికి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ సాతుపాటి ప్రసన్నశ్రీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వి. స్వామి ప్రిన్సిపల్ డా. పి. విజయ నిర్మల ఆమెను హృదయపూర్వకంగా అభినందించారు.

## సార్లంకలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల 55 ఇల్లు దగ్ధం

### హుటా హుటిన వెళ్లిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి-రౌతులపూడి

ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం రాఘవపట్నం పంచాయతీ పరిధిలోని సార్లంక గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా సోమవారం అర్ధరాత్రి విషయం తెలిసిన వెంటనే వెళ్లి పరామర్శించారు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గ్రామంలో సుమారు 55 ఇళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి మండల తెలుగుదేశం పార్టీ నాయకులను



అప్రమత్తం చేసి, ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అగ్ని ప్రమాదంలో సర్వమూ కోల్పోయి నిరాశ్రయులైన ప్రజలను సురక్షిత ప్రాంతానికి తరలించి వారికి వసతి, ఆహారం, త్రాగునీరు తదితర సౌకర్యాలను కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ మాట్లాడుతూ ఈ సంఘటన అత్యంత దురదృష్టకరమని అన్నారు. గ్రామం మొత్తం నిరాశ్రయుల య్యారనీ, వీరందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎన్డీయే కూటమి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి సంబరాలతో ఆత్రేయపురం ఖ్యాతి విశ్వవ్యాప్తం

- ఆత్రేయపురం ఉత్సవంతో కోనసీమకు ముందే సంక్రాంతి.
- డ్రాగన్ పడవల పోటీలతో ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి వేగవంతం.
- ఉత్సవాలను విజయవంతం చేయడంలో ఎమ్మెల్యే బండారు కృషి అమోఘం.
- ముఖ్య అతిధులుగా హోం మంత్రి వంగలపూడి అనిత, మంత్రులు కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, దాట్ల బుచ్చిబాబు, వేగుళ్ల జోగేశ్వరావు, ఎంపీ హరీశ్ మాధుర్, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆత్రేయపురం - ఆత్రేయపురంలో జరిగిన సంక్రాంతి సంబరాలతో కోనసీమకు మకర సంక్రాంతి మూడు రోజుల ముందే వచ్చిందని



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హోంశాఖ మాత్యులు వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. గత మూడు రోజులుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఆఖరి రోజైన మంగళవారం లొల్లలాకుల వద్ద ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్, ఎగ్జిబిషన్ లను ఆమె పరిశీలించారు. అనంతరం డ్రాగన్ పడవల సెమీఫైనల్స్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేరళాను మించిన అందాలు కోనసీమలో ఉన్నాయని, ఆత్రేయపురం ఉత్సవం ద్వారా ప్రపంచానికి చాటిందని తెలిపారు. ఆత్రేయపురం పూతరేకులకు ప్రసిద్ధి అని చిన్న గ్రామం అయినా పూతరేకులతో తెలుగు సంస్కృతిలో ప్రత్యేక స్థానం సాధించిందని, దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు పొందిందన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణ కోసం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేసిన కృషి అమోఘమని అన్నారు. ఈ ప్రాంతమంతా టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధికి



ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. మరో రాష్ట్ర పర్యాటక, టూరిజం, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి మాట్లాడుతూ వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి వైభవంతో ఈ ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని, ఆత్రేయపురం చుట్టుపక్కల టూరిజం అభివృద్ధికి అన్ని





విధాల సహకరిస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. లొల్ల లాకుల వద్ద శాశ్వతంగా టూరిజం అభివృద్ధికి కావలసిన కార్యక్రమాలు చేపట్టాలన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆలోచనలకు సహకరిస్తామన్నారు. టూరిజం అభివృద్ధి చెందితే స్థానికులకు ఉపాధి లభిస్తుందని, యువతకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు. కేరళలోనే కాకుండా కోనసీమలో సైతం పడవల పోటీలు అద్భుతంగా నిర్వహించవచ్చని ఈ ఉత్సవాల ద్వారా అందరికీ తెలిసిందన్నారు. సంక్రాంతి సంబరాలకు కోనసీమకు రావడం ఆనందంగా ఉందని, టూరిజం అభివృద్ధికి ఇక్కడ అన్ని అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. అనంతరం హోంమంత్రి వంగలపూడి అనిత గాలిపటాలను ఎగురవేసి గాలిపటాల పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ హరీష్ మాధుర్, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, ఎమ్మెల్యేలు వేగుళ్ళ జోగేశ్వరరావు, దాట్ల బుచ్చిరాజు, రాజోలు తెదేపా ఇన్చార్జి గొల్లపల్లి అమూల్య, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తదితరులు పాల్గొన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలను ఎమ్మెల్యే బండారు ఘనంగా సత్కరించారు.

ప్రజాభూమి

జనరల్

బుధవారం, జనవరి 14, 2026 12

# సంక్రాంతి సంబరాల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సత్య కుమార్ యాదవ్







**శాంతంగా సంక్రాంతి జరుపుకుందాం : మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపు**

**అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండండి :మంత్రి సత్య కుమార్ యాదవ్ విజ్ఞప్తి**

**శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి :మంత్రి సత్య కుమార్ యాదవ్ సూచన**

ప్రజాభూమి ,ధర్మవరం

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం ధర్మవరం పట్టణంలోని గవర్నమెంట్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు – సంప్రదాయ క్రీడల పోటీలు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర వైద్య & ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ భోగి మంటలు, పాల పొంగులు, హరిదాసు–గంగిరెద్దు ప్రదర్శనలు, ఎద్దుల బండ్ల ప్రదర్శనలు, గ్రామీణ కుటీరాల ఏర్పాటు, సంప్రదాయ క్రీడల పోటీలు, ముగ్గుల పోటీలు, కీలు గుర్రాలు, గురవయ్యలు, ఊరుములు, చిల్ల కట్టె ఆటలు, కోడి పందాలు, రాతిదూలం లాగుట, ఇసుక సంచులను ఎత్తే పోటీలు తదితర పలు గ్రామీణ సంప్రదాయాలకు సంబంధించిన స్టాళ్లను సందర్శించి, నిర్వాహకులకు అవసరమైన సూచనలు చేశారు. అన్ని ఏర్పాట్లు ప్రజలకు ఇబ్బంది లేకుండా, సురక్షితంగా, శుభ్రంగా, సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించే విధంగా ఉండాలని మంత్రి అధికారులను మరియు నిర్వాహకులను ఆదేశించారు. ముఖ్యంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు సైతం ఆనందంగా పాల్గొనేలా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... సంక్రాంతి మన సంస్కృతికి ప్రతీక. ఈ పండుగను ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఒక ప్రశాంతమైన, సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలి. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా, సంప్రదాయాలను కాపాడుకుంటూ, పరస్పర సౌభ్రాతృత్వంతో పండుగను నిర్వహించుకోవాలని ప్రజలకు మనవి చేస్తున్నాను అని అన్నారు.

# పండుగలకు గ్రామాలకు వచ్చేవారు జాగ్రత్తగా రావాలి

**దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్**



ప్రజాభూమి,పులివెందుల

పండుగలకు గ్రామాలకు వెళ్లేవారు జాగ్రత్తగా వెళ్లాలని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఆయన కార్యా లయంలో విలేకరులతో మాట్లాడుతూ పండుగల కు, ద్విచక్ర వాహనాలలో, కార్లలో వెళ్లేవారు జాగ్రత్త వహించాలని ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగ మంచు కమ్ముకొని రోడ్లు కనిపించకుండా మృత్యుకు ముసుగులా మారిందన్నారు. ఎదురుగా ఏమి వస్తున్నాయో కనిపించని పరిస్థితులలో డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు. మీ రాక కోసం మీవాళ్లు వేయికళ్లతో ఎదురుచూస్తూ ఉంటారన్నారు. పొగ మంచులో డ్రైవింగ్ చేయాల్సినప్పుడు ఫాగ్ లైట్లు, ఇండికేటర్లు ఆన్ చేసి ఉంచాలన్నారు. ముందర వెళ్లే వాహనాలకు 50 అడుగుల దూరంలో వెళ్లాలన్నారు. రోడ్లు ఖాళీగా ఉన్నాయని వేగంగా వెళ్లడం మానుకోవా లన్నారు. లేటుగా నైనా సురక్షతంగా గమ్యాన్ని చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి భోగి, సంక్రాంతి, కనుమ ,పండుగ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీనివాసులు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

**క్రికెట్ టోర్నమెంట్ టాస్ వేసిన ప్రారంభించిన వస్త్ర వ్యాపారుల సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి ధనుంజయ్**

**గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ, క్రీడాస్పూర్తితో ఆడాలి.. గుండ్లపల్లి ధనుంజయ్**



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని ఆర్డిట గ్రౌండ్ లో u-12 బాలుర మండల స్థాయి టోర్నమెంట్ లో భాగంగా ఎంసీప గొట్లూరు, బత్తలపల్లి జట్ల మ్యాచ్ ని ధర్మవరం వస్త్ర వ్యాపారుల సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి ధనుంజయ్ టాస్ వేసి ప్రారంభించారు. ఆటగాళ్లను పలకరించి, వారిని ఉత్సాహపరిచి గుండ్లపల్లి ధనుంజయ్ శుభాకాంక్షలు తెలియజేస్తారు. ఈ సందర్భంగా వస్త్ర వ్యాపారుల సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి ధనుంజయ్ మాట్లాడుతూ.. క్రికెట్ క్రీడాకారులు రాణించాలంటే సాంకేతిక నైపుణ్యాలు, శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, వ్యూహాత్మక ఆలోచన (4 స్తంభాలు) ముఖ్యమని, సరైన స్టాన్స్, గ్రిప్, ఫుట్‌వర్క్ పై దృష్టి పెట్టడం, పోషకాహారం, నిరంతర సాధన, క్రీడాస్పూర్తిని అలవర్చుకోవడం విజయానికి సోపానాలని నిపుణులు సూచిస్తున్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ, క్రీడాస్పూర్తితో ఆడాలన్నారు. టాస్ గెలిచిన బత్తలపల్లి జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. బత్తలపల్లి జట్టు 16.5 ఓవర్లలో 71/10 పరుగులు చేసింది అని, గొట్లూరు జట్టు ఆటగాడు ఎస్ సాథ్విక్ 3 వికెట్లు, పరశురామ దత్త 2 వికెట్లు తీశారు అని తెలిపారు. ఎంసీప గొట్లూరు జట్టు 14.2 ఓవర్లలో 74/3 పరుగులు చేసింది అని తెలిపారు. గొట్లూరు బ్యాటర్ పరుశురామ్ దత్త 26 పరుగులు చేశాడు. ఎంసీపగొట్లూరు జట్టు 7 వికెట్ల తేడాతో గెలిచింది అని రు. కోచ్ రాజశేఖర్ మాట్లాడుతూ..రెండవ మ్యాచ్ లో ఆర్డీటీ ధర్మవరం, ఫ్యూచర్ స్టార్స్ ధర్మవరం మధ్య రెండో మ్యాచ్ జరిగాయి. టాస్ గెలిచిన ఆర్డీటీ ధర్మవరం జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది అన్నారు. ఆర్డీటీ ధర్మవరం 20 ఓవర్లలో 269/3 స్కోరు చేసింది అన్నారు. ఆర్డీటీ ధర్మవరం బ్యాటింగ్‌లో బద్రీనాథ్ 22 బంతుల్లో 59, మణికంఠ 30 బంతుల్లో 57, గోవర్ధన్ 18 బంతుల్లో 52 పరుగులు చేశారు అని తెలిపారు. ఫ్యూచర్ స్టార్స్ ధర్మవరం జట్టు 13 ఓవర్లలో 54 పరుగులకే ఆలౌట్ అయిందన్నారు. ఆర్డీటీ ధర్మవరం జట్టు బౌలర్లు రాజా 4 వికెట్లు, పూజారి విక్రమ్ 3 వికెట్లు, ఎన్ సిద్ధార్థ్ 2 వికెట్లు పడగొట్టారు అని



తెలిపారు. అనంతరం విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వస్త్ర వ్యాపారుల సంఘం సభ్యులు మురళి, రాక్‌స్టార్ ఫ్యాషన్స్ శివ, ఆస్ట్రో హరి తదితరులు

# గండి క్షేత్రం నందు సాంస్కృతిక కార్యక్రమాలు

**– ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకట సుబ్బయ్య**

ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండి శ్రీ వీరాంజనేయ స్వామి వారిస్వామి దేవస్థానం నందు సంక్రాంతి సంబరాలు నిర్వహించుటలో భాగంగా రీజనల్ జాయింట్ కమిషనర్ దేవదాయ శాఖ తిరుపతివారి ఆదేశముల మేరకు శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయం ప్రాంగణము నందు సాంస్కృతిక కార్యక్రమాలు నేడు14-01-2026 బుధవారం ఉదయం 10 గంటల నుండి మహిళలతో ముగ్గుల పోటీలు, దూకుడు బిల్లా, లెమన్ అండ్ స్పూన్ ఆటలు నిర్వహించబడును సదరు పోటీల గెలిచిన వారికి బహుమతి ప్రధానం దేవస్థానం ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు ముఖ్య అర్చకులు వేద పారాయణ దార్ మరియు ఆలయ సిబ్బంది న్యాయ నిర్ణయితలు వారి సమక్షమున బహు గురించబడును ముగ్గుల పోటీల యందు పాల్గొన్న మహిళలు విద్యార్థినిలు నేడు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు దేవస్థానం కార్యాలయము నందు వారి పేర్లను ఆధారం జతపరిచి నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనదని ఆలయ సహాయ కమీషనర్ జె.వెంకట సుబ్బయ్య తెలిపారు. పోటీలో పాల్గొన్న వారికి మొదటి బహుమతి రూ.3000/రూపాయలు, రెండవ బహుమతి రూ.2000/రూపాయలు, మూడో బహుమతి రూ.1000/రూపాయలు మరియు పాల్గొన్న వారికి బహుమతులు ఇవ్వబడునని, పోటీలో పాల్గొన్న అందరికీ స్వామివారి ప్రసాదము, భోజన సదుపాయం కల్పించామని ఆలయ సహాయ కమీషనర్ వెంకట సుబ్బయ్య తెలియజేశారు..

# కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**– సీఐ టి.నరసింహులు**



ప్రజాభూమి, వేంపల్లె

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ టి. నరసింహులు హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ.నరసింహులు మాట్లాడుతూ ఎవరైనా సంక్రాంతి పండుగ నేపథ్యంలో సంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. కోడి పందాలు, పేకాట, గోలీలాట ఇతర జూద క్రీడలు నిర్వహించిన, ప్రోత్సహించిన, సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. మండలంలో ఎక్కడైన ఎవరైనా అక్రమంగా కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ కోరారు. సంక్రాతి పండుగను కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా జరుపుకోవాలని సీఐ సూచించారు.

# గరుడ వాహనంపై విహరించిన శ్రీ వెంకటేశ్వర స్వామి



ప్రజాభూమి, వేంపల్లె

భోగి పండుగ పురస్కరించుకొని స్థానిక పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలోని గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు సుబ్బు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ నేతృత్వంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గరుడ వాహనంపై గజమాలలతో అలంకరించి గరుడోత్సవం నిర్వహించారు. వేంపల్లెలో పట్టణ పురవీధుల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారు గరుడ వాహనంపై విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు.

# జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపి వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పండుగ అందరి జీవితాలలో నూతన కాంతులు, సంతోషాలను నింపాలని, భోగి భోగ భాగ్యాలను, సంక్రాంతి సుఖసంతోషాలను, కనుమ కమ్మని కనువిందులను అందించాలని ఆకాంక్షస్తూ తెలుగు సంస్కృతి సంప్రదాయాల సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో చేసుకోవాలని ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతీ, సంప్రదాయాలు ప్రతిబింబించే అచ్చ తెలుగు పండుగ అని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ మకర సంక్రాం తి ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నింపాలని కోరుకున్నారు. ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పిల్లలు గాలిపటాలు ఎగిరేసేటప్పుడు జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు.

# తెలుగు ప్రజలందరికీ భోగి , సంక్రాంతి శుభాకాంక్షలు

**పులివెందుల మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల



భోగి మరియు సంక్రాంతి పర్వదినాలను పురస్కరిం చుకొని పులివెందుల మున్సి పల్ ప్రజలకు, నాయ కులకు , కార్య కర్తలకు, కౌన్సిలర్లకు, అ ధికారుల కు, మున్సి పల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూఆ భగవంతుడి ఆశీస్సులతో ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి ఇంట్లో సిరి సంపదలతో , సంక్రాంతి పండుగ అందరి జీవితాలను మేలి మలుపు తిప్పాలని, పదిమందికి సాయపడుతూ జీవితాన్ని సార్ధకం చేసుకోవాలని కోరుకుంటూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పండుగ కానుకలు గల్లంతు..!!

**-పేదింట పప్పు బంద్**

**-ప్రకటనలకే పరిమితమైన సంస్కరణలు**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మార్కెట్ ఊకంది ధరలకు రెక్కలొచ్చాయి. జిల్లాలలోని రేషన్ కార్డుదారులకు కందిపప్పు అందని ద్రాక్షగానే మిగిలింది. పేదింట పప్పు ఉడకడం లేదు. రేషన్ షాపుల్లో తక్కువ ధరకు అందే కంది పప్పు అందక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు మార్కెట్ లో కళ్లెం లేని గుర్రంలా పరుగులు తీస్తున్న కందికి అదుపు చేసే వ్యవస్థ లేకపోవడంతో కలవరపడుతున్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తామని, ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మొదటి నుంచి సమీక్షల్లోనూ చెబుతూనే ఉన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది కూటమి సర్కారు ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెడుతుందంటూ చెప్పుకొచ్చారు. అయితే ఆచరణలో పూర్తి స్థాయిలో సరుకుల పంపిణీపై దృష్టి సారించలేకపోతున్నారు. గత సంవత్సరం మార్చి నుంచి రేషన్ లో కందిపప్పు సరఫరా కావట్లేదు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నూనె సరఫరా ఒక్క నెల కూడా చేయలేదు. కేవలం బియ్యం, జొన్నలు, పంచదార పంపిణీ చేస్తున్నారు. అవి కూడా కొంతమందికి మాత్రమే సరిపెడుతున్నారు. అనంతపురం జిల్లాలో 1645, శ్రీ సత్య సాయి జిల్లాలో 1367 రేషన్ షాపులు ఉండగా వాటి పరిధిలో అనంతపురం జిల్లాలో 6,74,352, శ్రీసత్య సాయి జిల్లాలో 5,76,324 రేషన్ కార్డులు ఉన్నాయి. వాటికి నెలనెలా బియ్యం, కందిపప్పు, పంచదార, నూనె పంపిణీ చేయాల్సి ఉంది. అయితే 10 నెలలుగా కందిపప్పు కేటాయించడం లేదు. ఒక్కో కార్డుకు కిలో కందిపప్పు ఇవ్వాల్సి ఉంది. ఈ లెక్కన నెలకు జిల్లాలో కొన్ని నెలలుగా కందిపప్పు సరఫరా పూర్తి స్థాయిలో జరగడం లేదు. గత ఏడాది ఫిబ్రవరిలో 30 శాతం కార్డులకు బఫర్ స్టాక్ నుంచి పంపిణీ చేశారు. మార్చిలో అసలు ఎలాంటి కేటాయింపులు చేయలేదు. జిల్లాలో ఒక్క లబ్దిదారుడికి కూడా కందిపప్పు ఇవ్వడం లేదు. కందిపప్పు పూర్తిగా నిలిపివేయడంతో పేదలు పప్పుచారుకు కూడా దూర మయ్యారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్దిదారులకు సరఫరా చేయాల్సిన స రుకుల ను ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తూ వస్తోంది. గతంలో టిడిపి ప్రభుత్వం క్రిస్మస్, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా అంటూ అవసరమైన సరుకులను రేషన్ షాపుల ద్వారా ఇచ్చేవారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత బియ్యం మాత్రమే పూర్తి స్థాయిలో ఇచ్చారు. ప్రతినెలా కందిపప్పు అరకొరగానే పంపిణీ చేశారు. పండుగ తోఫాలకు స్వస్తి పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతోంది. 8 మాసాలు మాత్రమే ప్రతినెలా 30 శాతం మందికి పంపిణీ చేశారు. పది మాసాల నుంచి పౌరసరఫరాల శాఖపై నిర్వహించిన సమీక్ష చేస్తున్నారే తప్ప అన్ని సరుకులను పంపిణీ మాత్రం జరగలేదు. కనీసం కందిపప్పు, నూనె కూడా సరఫరా చేయక పోవడంతో లబ్దిదారుల్లో నిరాశే మిగిలింది. ఉగాది, రంజాన్ పండుగలకు ప్రభుత్వం అన్ని రేషన్ సరుకులను ఇస్తుందని లబ్దిదారులు ఆశించినా నిరాశే

**కాలయాపన చేస్తున్న ప్రభుత్వం**

కందిపప్పుతో పాటు రాగులు, ఇతర సరుకులు కూడా సరఫరా చేస్తామని మంత్రులు చెప్పున్నారే తప్ప ఎనిమిది నెలల నుంచి సరఫరా మాత్రం చేయలేదు. ప్రకటనలకే పరిమితమయిందే తప్ప ఆచరణలో మాత్రం లేదు. అప్పుడప్పుడు బియ్యం తక్కువ చేసి రెండు నుంచి మూడు కేజీల రాగులు, లేదా జొన్నలు పంపిణీ చేస్తున్నారు. స్థానిక ఎన్నికలు రానున్న దృష్ట్యా కందిపప్పు కొనుగోలు చేసే యోచనలో ప్రభుత్వ ఉన్నట్టు తెలుస్తోంది. ఫిబ్రవరి మాసంలో నైనా పేదలకు కందిపప్పు అందిస్తారా లేదా అన్న సందిగ్ధత నెలకొంది.

**నాలుగైదు రోజులే పంపిణీ**

ప్రతినెలా నాలుగైదు రోజులు మాత్రమే పంపిణీ చేస్తున్నారు. తర్వాత స్టాక్ అయిపోయిందని రేషన్ దారులకు డీలర్లు చెబుతున్నారనే విమర్శలు ఉన్నాయి. రెండో కోటా స్టాక్ వచ్చిన వెంటనే ఇస్తామని చెబుతున్నారు. ఆచరణ మాత్రం అంతంత మాత్రమేనని కార్డుదారులు అంటున్నారు. గత ప్రభుత్వంలో ఎండియు వాహనాల ద్వారా రేషన్ ఇంటింటికి సరఫరా చేయడం వలన ప్రతి ఒక్కరికి రేషన్ అందలేదని కార్డుదారులు తెలుపుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ప్రతి ఒక్క రేషన్ కార్డుదారునికి రేషన్ అందేలా చూడాలని. ప్రతి నెల 15వ తేదీ వరకూ సరఫరా చేయాలని రేషన్ కార్డుదారులు కోరుతున్నారు. ఈ దిశగా అటు ప్రజా ప్రతినిధులు, ఇటు అధికారులు చొరవ తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

**బహిరంగ మార్కెట్ లో కొనలేక....**

ప్రజలు నిత్యం వాడే కందిపప్పు నాణ్యతను బట్టి ధర రూ.130 నుంచి 140 వరకు ఉంది. రాయితీ పోను కిలో కందిపప్పు రూ.67కు లభిస్తుంది. నూనె ధరలు కూడా రూ.150 నుంచి 160 వరకు ఉంది. రేషన్ షాపుల ద్వారా కందిపప్పు, నూనె పంపిణీ చేయాలని అబ్దిదారులు కోరుతున్నా కూటమి సర్కారు సైతం పట్టించుక కోవడం లేదు. కందిపప్పు ధర భారీగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు కొనలేని స్థితిలో ఉన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. పేదలపై భారాలు రోజురోజుకి ఎక్కువవుతున్నాయి. కందిపప్పు కొనుగోలు చేయలేని దుస్థితి ఏర్పడింది.

**సంస్కరణల పేరుతో పౌరసరఫరా శాఖ అస్తవ్యస్థం చేశారు-రామకృష్ణ సిపిఎం జిల్లా కార్యదర్శి**



రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి మాటలకే పరిమితం చేశారు. ఆచరణలో మాత్రం పేదల వంటపళ్లెం ఖాళీగానే ఉంది. గత ఏడాది మార్చి నుంచి రేషన్ లో కందిపప్పు జాడలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూనె ఒక్క నెల కూడా పంపిణీ కాలేదు. ప్రస్తుతం పేదలకు అందుతున్నది బియ్యం, జొన్నలు, పంచదార మాత్రమే అది కూడా కొంతమందికే ఇస్తున్నారు. ఇక గతంలో క్రిస్మస్, సంక్రాంతి, రంజాను రేషన్ షాపుల ద్వారా పేదలకు సరుకులు అందేవి. వైసీపీ హయాంలో కనీసం కొంతమేర కందిపప్పు అయినా ఇచ్చేవారు. కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలల్లో కేవలం 8 నెలలు మాత్రమే 30 శాతం కార్డులకు పంపిణీ జరిగింది. గత 10 నెలలుగా పౌరసరఫరాల శాఖ సమీక్షలతో వ్యవస్థను అస్తవ్యష్టం చేశారు.

**పప్పు తినే పరిస్థితి లేదు**


**-లావణ్య చిరుద్యోగి, హిందూపురం**



రేషన్ లో కేవలం బియ్యం, జొన్నలు, చక్కర మాత్రమే ఇస్తున్నారు. 10 నెలల నుండి కంది బేడలు ఇవ్వడం లేదు. బయట మార్కెట్ లో కందిపప్పు రేటు ఎక్కువగా ఉంది. ప్రభుత్వం ఇచ్చేది తక్కువ రేటు ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చే రేషన్ సరుకుల్లో కందిపప్పు, నూనె కూడా ఇవ్వాలి. కంది పప్పు బంద్ చేయడం ద్వారా సాధారణ కూలీలు, ప్రజలు పప్పుతినే పరిస్థితి కనపడటం లేదు.

**పండుగ చేసుకోవాలన్నా కష్టం**

**జయశ్రీ, గృహిణి, ఆర్టీసి కాలనీ ,హిందూపురం**



సంక్రాంతి పండుగ చేసుకోవాలన్న కష్టంగా మారింది. నిత్యావసర ధరలతో పాటు కూరగాయలతో కూడా పెరగడంతో పండుగ చేసుకోవాలన్నా కష్టంగా మారింది. ప్రభుత్వం పండక్కు గోధుమ పిండి, నూనె, కందిపప్పు ఇస్తుందనే ఆశను నిరాశ .

**కంది పప్పు ఇవ్వాలి**

**- సిద్దారెడ్డి, రైతుల చలివెందుల**

ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంతో పాటు గతంలో కందిపప్పు పంపిణీ చేసేవారు. ప్రస్తుతం కంది బేడలు ఇవ్వడం లేదు. చౌకదుకాణం వద్ద వారిని అడిగితే తమకు తెలియదని సమాధానం చెబుతున్నారు. రేషన్ లో ఇచ్చే నిత్యావసర సరుకులనుతోనే జీవనం సాగిస్తున్నాం. ప్రభుత్వం వెంటనే రేషన్ బియ్యంతో పాటు కంది



బేడలు పంపిణీ చేయాలి..

Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.